# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

బుధవారం

04.03.2026


## తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రాజ్యసభ సీటును మాదిగలకు కేటాయించాలి

- ఎంఆర్‌పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జి మాట్ల వెంకటస్వామి డిమాండ్.

**భీమదేవరపల్లి నీలగిరి వార్త న్యూస్ ప్రతినిధి మార్చి3:)**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో విలేకరుల సమావేశంలో మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు రాజ్యసభ స్థానాల్లో ఒక సీటును మాదిగ సామాజిక వర్గానికి కేటాయించాలని ఎంఆర్‌పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఇంచార్జి మాట్ల వెంకటస్వామి, ఎమ్ఎల్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి మధూకర్ డిమాండ్ చేశారు.మంగళవారం భీమదేవరపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ నుండి ఎన్నిక కాబోయే రెండు రాజ్యసభ స్థానాల్లో,ఒక సీటును తప్పనిసరిగా మాదిగ సామాజిక వర్గానికి కేటాయించి కాంగ్రెస్ ప్రభుత్వం తమ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు.మాదిగలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని,అట్టడుగు వర్గాలకు పెద్దపీట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వారు పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు,అణగారిన వర్గాలకు రాజకీయంగా ఉన్నత అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## హోలీ పండుగ శుభాకాంక్షలు!

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

రంగుల పండుగ హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని, మల్కాజిగిరి నియోజకవర్గంలోని రాజస్థాన్ సమాజ్ వారు ఏర్పాటు చేసిన హోలీ సంబరాలలో పాల్గొనడం జరిగింది. ఎంతో ఉత్సాహంగా, స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ వేడుకలు అందరిలోనూ కొత్త వెలుగులను నింపాయి.ఇతర రాజస్థాన్ సమాజ్ ప్రముఖులు, సభ్యులు ఈ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు."రంగుల ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో ఆనందాన్ని, ఆరోగ్యాన్ని నింపాలని కోరుకుంటున్నాను." అంటూ మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు తమ సతీసమేతంగా విచ్చేసి సందడి చేశారుపుక్ రాజ్ చౌదరి నారాయణ్ చౌదరి కిషోర్ చౌదరి ఎన్ ఆర్ చౌదరి సౌరుక్ చౌదరి ప్రకాష్ చౌదరి మరియు తదితరులు పాల్గొన్నారు.



## నవాబుపేట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్న ప్రజలు

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

మండల పరిధిలోని పలు గ్రామాలలో హోలీ సంబరాలను రాజకీయ నాయకులు ప్రజలు ఎంతో సంబరంగా జరుపుకున్నారు తిమ్మారెడ్డిపల్లి, ఆర్కతల, యావపూర్, పులుమామిడి, ఎల్లకొండ, నవాబు పెట్, లింగంపల్లి, గంగాడా, అత్తాపూర్, పలు గ్రామాలలో ఘనంగా హోలీ సంబరాలను జరుపుకున్నారు. ఈ సంబరాలలో. మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, సామ వెంకట్ రెడ్డి, సర్పంచులు ప్రభాకర్, లక్ష్మణ్, రేణుక రాములు, పరమేశ్వర్, కొండలు యాదవ్, పలు సర్పంచులు కూడా ఎంతో ఆనందంగా హోలీ సంబరాలను జరుపుకోవడం జరిగిందని పేర్కొన్నారు.







# హోలీ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్











**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రంగుల పండుగగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ హోలీ పండుగ సాంప్రదాయాలు మన సంస్కృతిలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆనందాన్ని ప్రతిబింబిస్తా యని ఆయన పేర్కొన్నారు.హోలీ అనేది చెడుపై మేలుకు గెలుపును సూచించే పర్వదినమని, ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖశాంతులు నింపాలని విప్ఆకాంక్షించారు. రంగులతో ఒకరినొకరు ఆహ్వానించుకుంటూ స్నేహభావాన్ని పంచుకునే ఈ వేడుక సమాజంలో సామరస్యాన్ని పెంపొంది స్తుందని అన్నారు..హోలీ కంటే ఒక రోజు ముందు మన ప్రాంతంలో కామ దహనం పురాణాల ప్రకారం హోలీక అనే రాక్షసి మరణించడం వలన పలు ప్రాంతంలో హోలీకా దహనమని మన ప్రాంతంలో కామ దహనం ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.. ప్రజలు సురక్షితంగా, పర్యావరణహితంగా హోలీ వేడుకలను జరుపుకోవాలని సూచించారు ఇచట మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ నరాల శేఖర్ పాలక వర్గం మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో కుక్కల స్వైర విహారం 25 మందికి గాయాలు

### - బాధితులకు అండగా వార్డు కౌన్సిలర్ ఇప్పప్పల మమత అజయ్


**నీలగిరి వార్త వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేములవాడ పట్టణంలో కుక్కల స్వైర విహారం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం ఉదయం వరకు జరిగిన ఘటనల్లో సుమారు 25 మందికి పైగా వ్యక్తులపై వీధి కుక్కలు దాడి చేసినట్లు సమాచారం.ప్రధానంగా 22వ వార్డు మరియు పట్టణంలో ఉన్న బద్ది పోచమ్మ వీధి, అర్బన్ కాలనీ, సుభాష్ నగర్ ఏరియా, ధోబి ఘాట్, మార్కెట్ ఏరియా లలో ఈ దాడులు ఎక్కువగా చోటుచేసుకున్నాయి. స్థానికుల ప్రకారం, ఒక్కసారిగా వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పాదచారులు, చిన్నారులపై దాడి చేయడంతో పలువురు గాయపడ్డారు.ఈ విషయం తెలిసిన వెంటనే 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పప్పుల మమత అజయ్ తక్షణమే స్పందించారు. గాయపడిన వారిని వెంటనే తానే స్వయంగా ఆటోలో ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. బాధితులను పరామర్శించి, అవసరమైన వైద్యసహాయం అందేలా వైద్య సిబ్బందితో సమన్వయం చేశారు.అలాగే ఈ ఘటనపై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సమాచారం అందించినట్లు కౌన్సిలర్ తెలిపారు.




# వేములవాడలో పిచ్చి కుక్క బీభత్సం

### - చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు- పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందిస్తాం ..మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో మంగళవారం ఉదయం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి సుమారు 25 మందికి పైగా ప్రజలను కరిచి గాయపరిచిన ఘటన కలకలం రేపింది. పలు కాలనీలు, ప్రధాన వీధుల్లో సంచరించిన కుక్క దాడితో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిలో రాజన్న భక్తులు కూడా ఉన్నారు. గాయపడిన వారిని వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారికి రేబీస్ నిరోధక టీకాలు మరియు అవసరమైన చికిత్స అందిస్తున్నారు. కొందరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించి. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాధితులకు పూర్తి స్థాయిలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు.మున్సిపల్ పరిధిలో కుక్కల బెడదను తగ్గించేందుకు 15 రోజుల క్రితమే 40 కుక్కలను ఏ.బి.సి కేంద్రానికి తరలించామని తెలిపారు. మరిన్ని కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో చైర్మన్ పుల్కం రాజు ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కుక్కల నియంత్రణ చర్యలను వేగవంతం చేశారు.

# బాచుపల్లిలో అగ్నిప్రళయం

## - రోడ్డు పక్కన ఉన్న ఫర్నిచర్ దుకాణాలు దగ్ధం.. భారీ గా ఆస్తినష్టం!







**నీలగిరి వార్త ప్రతినిధి**

**(టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రగతినగర్లో ఘోర అగ్నిప్రమాదం సంభవించింది. ప్రగతినగర్ కమాన్ సమీపంలో రోడ్ సైడ్ ఏర్పాటు చేసుకున్న ఫర్నిచర్ షాపుల్లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో పెను విధ్వంసం చోటుచేసుకుంది.ప్రత్యక్షసాక్ష్యుల కథనం ప్రకారం.. ఒక దుకాణంలో సిలిండర్ పేలడంతో మంటలు అదుపుతప్పాయి. ఆ మంటలు వేగంగా పక్కనే ఉన్న ఇతర షాపులకు విస్తరించి, చూస్తుండగానే సుమారు 40 నుంచి 50 దుకాణాలను బూడిద చేశాయి.

**కోట్లలో ఆస్తినష్టం.. రోడ్డున పడ్డ వ్యాపారులు**

ఈ ప్రమాదంలో ఫర్నిచర్ తయారీకి ఉపయోగించే కలప, ఫోమ్, రసాయనాలు ఉండటంతో మంటలు తీవ్రరూపం దాల్చాయి. రోడ్డు పక్కన చిన్న చిన్న షెడ్లలో ఏర్పాటు చేసుకున్న ఈ దుకాణాలన్నీ పూర్తిగా కాలిపోయాయి. దీనివల్ల సుమారు కోట్లాది రూపాయల ఆస్తినష్టం జరిగినట్లు వ్యాపారులు లబోదిబోమంటున్నారు. తమ జీవనాధారమైన దుకాణాలు కాలిపోవడంతో వ్యాపారులు కన్నీరుమున్నీరవుతున్నారు. పేలుడు ధాటికి ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. మంటల ఉధృతికి భయపడి స్థానికులు ప్రాణభయంతో సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసు యంత్రాంగం కూడా ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టింది.

# ఆర్కతల గ్రామంలో శరవేగంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణం

- గవర్నమెంట్ స్కూల్ కాంపౌండ్ వాల్ వర్క్
- గ్రామ సర్పంచ్ గంజాయి రేణుక రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

మండల పరిధిలోని ఆర్కతల గ్రామంలో శరవేగంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని గ్రామ నూతన సర్పంచిగా గెలుపొందిన తరువాత గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించడం జరుగుతుందని పేర్కొన్నారు . ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 20 లక్షల నిధులతో రెండంతస్తుల గ్రామపంచాయతీ భవనాన్ని అదేవిధంగా స్కూల్ కాంపౌండ్ వాల్ కు 10 లక్షలు డ్వాక్రా మహిళ భవన నిర్మాణానికి 10 లక్షలు ఫుడ్ స్టోరేజ్ షెడ్డును నిర్మించడానికి తగిన కృషి చేస్తున్నామని. గ్రామ సర్పంచ్ రేణుక రాముడు పేర్కొన్నారు గ్రామంలోని ఎలాంటి సమస్యలు లేకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు గ్రామంలో కరెంటు సమస్య గాని నీటి సమస్య గాని మురికి కాలువలు లేకుండా ప్రతి గల్లీలో సమస్యలు లేకుండా తీర్చిదిద్దుతానని గ్రామ సర్పంచ్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శివలీల భాగయ్య, వార్డు మెంబర్లు, శ్రీశైలం, వెంకటయ్య, కావలి అంజయ్య, మానయ్య, గంజాయి లక్ష్మి, పులమద్ది కృష్ణయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

- ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక పూజలు
- ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్థించిన ఎమ్మెల్యే
- భక్తి భావంతో సాగిన స్వామివారి కళ్యాణం
- పాల్గొన్న మండల, గ్రామ ప్రజాప్రతినిధులు

**నీలగిరి వార్త ప్రతినిధిమార్చి 3, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండలంలోని కరకగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని సీతారాంపురం కాలనీలో ఘనంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తుల మధ్య జరిగిన ఈ మహోత్సవం భక్తి భావంతో కొనసాగిందన్నారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజల సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, గ్రామాభివృద్ధి కలగాలని మనసారా ప్రార్థించారు. అనంతరం భక్తులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ధార్మిక కార్యక్రమాలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, మాజీ సర్పంచులు పోలేబోయిన శ్రీవాణి తిరుపతయ్య, గొగ్గలి రవి, భూక్య రాందాస్, షేక్ రఫీ, కొమరం వెంకటేశ్వర్లు, దెంచనల రాజేంద్ర ప్రసాద్, దుర్గం కన్నయ్య, సర్పంచులు తోలెం



రమాదేవి, కొమరం సుగుణ, చౌలం కేశవరావు, పోలేబోయిన సుజాత, ఎర్రం పొట్టయ్య, తోలెం రమేష్, ఉప సర్పంచులు గాందర్ల రామనాథం, ఇర్రి వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ అధ్వర్యంలో

- నిరుపేద యువతి పెళ్లి కి మెట్టెలు,ఆర్థిక సహాయం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 192 వరంగల్ గవర్నర్ కుసుమ వాణీమూర్తి గారి ఆధ్వర్యంలో వివేకానంద కాలనీ లో నిర్వహించినటువంటి నిరుపేద కుటుంబ యువతి కుమారి సృజన వివాహాశీ కోసం మెట్టెలు ఖర్చులకోసం 15,116/- ధన సహాయం చేయబడింది. ఈ సందర్భంగా డిస్టిక్ గవర్నర్ వాణిమూర్తి మాట్లాడుతూ నిరుపేద యువతకి పెళ్లి కోసం ఆర్థిక సహాయం చేయడానికి ముందుకొచ్చినటువంటి అలయన్స్ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పీడీజీ కుసుమ లింగమూర్తి , డాక్టర్ ఈశ్వరయ్య ,అలయన్స్ సభ్యులు పెంట కుమార్,గజ్జెల ఓంకార్ శాస్త్రి ,బిళ్ళ రమేష్ ,డి రమేష్ , మహేందర్ , సతీష్ ,హేమలత పాల్గొన్నారు.



# జీపి కార్యదర్శి మాధవి కి చేయూత నిచ్చిన మల్లెలమడుగు గ్రామస్తులు

**నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 3, పినపాక ప్రతినిధి.**




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దుమ్ముగూడెం మండలం కొత్త దంతెనం గ్రామ పంచాయితీ కార్యదర్శి గా విధులు నిర్వర్తిస్తున్న బెక్కంటి మాధవి వృత్తి రీత్యా ప్రజలకు సేవ చేయాల్సిన కార్యదర్శి కి కష్టం వచ్చింది...నిరంతరం పని ఒత్తిడి, వ్యక్తిగత జీవితంలో ఎదురైన కష్టాల నడుమ,మాధవి కి గుండె సంబంధిత సమస్య తలెత్తింది.తక్షణ శస్త్ర చికిత్సకు సుమారు ఇరవై లక్షలు కావాలని కార్పొరేట్ వైద్యులు తెలపడంతో చేతిలో చిల్లి గవ్వ లేని మాధవి దాతల ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తుంది..విషయం తెలుసుకున్న మల్లెలమడుగు గ్రామ పంచాయితీ కార్యదర్శి జ్యోతి రెడ్డి ప్రత్యేక చొరవతో,సర్పంచ్ మచ్చా నరసింహారావు, ఉప సర్పంచ్ గాడిద మహేష్, మరియు గ్రామస్తుల సహకారంతో మాధవి కి వైద్య ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు... ఈ కార్యక్రమం లో రాములు, పూజిత, జోన కేత్రి, సుజాత, వెంకన్న, రవి, సుబ్బారావు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# వెల్లటూర్ లో హోరెత్తిస్తున్న హోలీ సంబరాలు

**వెల్గటూర్ మార్చ్3 నీలగిరి వార్త ప్రతినిధి**

ఉమ్మడి వెల్గటూర్ మండల వ్యాప్తంగా హోలీ వేడుకలు కులమతాలకు అతీతంగా ఆనందంగా రంగులు చల్లుకొని ఆనందోత్సహాల మధ్య జరుపుకున్నారు.మండల కేంద్రంలో హోలీ సంబరాలు అంబరాన్ని తాకాయి.చిన్నా,పెద్దా అంతా కూడా రంగులు చల్లుకుంటూ హోలీ జరుపుకుంటున్నారు.పల్లెల్లో ఉల్లాస వాతావరణం నెలకొనగా చిన్నారులు ఉత్సాహంగా కేరింతలు కొట్టారు. స్నేహితులందరూ కలిసి ఆటపాటలతో హోలీ వేడుకలు ఉత్సాహంగా జరుపుకున్నారు.







# ముగిసిన డిసిసి అధ్యక్షుల శిక్షణా శిబిరాలు

## ముఖ్య అతిథులుగా రాహుల్ గాంధీ హాజరు

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త మార్చి 03**



గత నెల ఫిబ్రవరి 21 వ తారీఖు నుండి వికారాబాద్ జిల్లా హరిత గార్డెన్లో ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ మరి తెలంగాణ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణ శిబిరాలు మార్చి 2 వ తేదీతో ముగిసింది ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఈ ముగింపు కార్యక్రమానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు, భావి భారత ప్రధాని లోక్ సభ పక్షనేత రాహుల్ గాంధీ హాజరయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. నేడు దేశంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు గురించి వివరించడం జరిగింది అని తెలిపారు.దేశంలో ఉన్నట్టు వంటి స్థితిగతులు భవిష్యత్తులో భారతదేశం ఎదుర్కోబోతున్న సమస్యల పైన, అదేవిధంగా నేడు దేశంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్న అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సంక్షేమం గురించి ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలు పై జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేయడం జరిగింది అని తెలిపారు.అదే విధంగా మతతత్వ పార్టీల నుండి ఈ దేశాన్ని ఎలా కాపాడుకోవాలి, బడుగు బలహీన వర్గాలు ముఖ్యంగా మైనారిటీలు, స్త్రీలు ఈ దేశం లో ఎదుర్కొన్నటువంటి అనేక సమస్యలు సవాళ్లు, కాంగ్రెస్ పార్టీని గ్రామాల నుండి ఎలా బలోపేతం చేయాలి, పార్టీ నిర్మాణం గ్రామాలనుంచి రాష్ట్రం వరకూ నిర్మాణం ఎలా ఉండాలి, అలాగే అమెరికా చైనాల ఆధిపత్యంలో బలవుతున్న చిన్న చిన్న దేశాలు అలాగే అమెరికాకు వత్తాసు పలుకుతున్న నరేంద్ర మోడీ భవిష్యత్తులో భారతదేశం అనేక సమస్యలు సామాజిక ఆర్థిక సమస్యల గురించి మతతత్వ పార్టీల నుంచి పొంచి ఉన్న ప్రమాదం గురించి దేశంలోని వనరులన్నీ అంబానీ ఆధానీ ల పరం ఎలా చేస్తున్నారు, భారతీయ జనతా పార్టీ నాయకత్వంలో అలాగే దేశంలో గిగ్ వర్కర్లు ఎదుర్కొంటున్నటువంటి అనేక సమస్యలు, వారి సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం తీసుకోవాల్సినటువంటి చట్టపైనటువంటి చర్యలు మీద సుదీర్ఘంగా దాదాపు మూడు గంటలపాటు రాహుల్ గాంధీ వివరించడం జరిగింది అని తెలిపారు.ముఖ్యంగా స్వాతంత్రం రాకమందు స్వతంత్రం వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ పాత్ర కాంగ్రెస్ పార్టీ అనేకంశాలపై రాహుల్ గాంధీ క్లుప్తంగా వివరించడం జరిగింది.

# ఆదిత్య నగర్ లో అంబరాన్నంటిన హోలీ సంబరాలు

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని కడారి అంజయ్య వెంచర్ (ఆదిత్య నగర్) లో హోలీ పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం కాలనీవాసులు ఆనందాల నడుమ జరుపుకున్నారు. ఒకరిపై ఒకరు రంగులను జల్లుకొని మహిళలు పిల్లలు పెద్దలు హోలీ కేరింతలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ హోలీ తమ కాలనీలో చిన్న పెద్ద తేడా లేకుండా అందరం ఐక్యమత్యంతో కలిసి పండగను జరుపుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముసిని అర్చన వేణు ,కుకూడాల వరమ్మ వెంకటేశ్వర్లు, శీను ,ఈశ్వరయ్య, శివశంకర్, కుకుడాల సంతోష్, కాలనీ మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.



# మతసామరస్యానికి ప్రతీక రంజాన్





**- గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ- రమాదేవి దంపతుల పెళ్లిరోజు పురస్కరించుకొని**

**- ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 03**

మునగాల:ముస్లింల పవిత్ర మాసం రంజాన్ పురస్కరించుకుని మండలపరిధి లోని నరసింహపురం, గ్రామంలో గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ – రమాదేవిల పెళ్లిరోజు పురస్కరించుకొని ముస్లిం సోదరులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఉపవాస దీక్షలో ఉన్న ముస్లింలు సాయంత్రం ప్రార్థనల సమయంలో గ్రామంలోని మసీదు వద్ద వారికి పండ్లు స్వీట్లు అందించి,అనంతరం సామూహికంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ వేమూరి మాట్లాడుతూ,రంజాన్ పవిత్ర మాసం పరస్పర ప్రేమ,ఐక్యత మరియుసహనానికి ప్రతీక అని పేర్కొన్నారు.గ్రామంలో అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి ఉండటం గర్వకారణమని అన్నారు. మతసామరస్యాన్ని కాపాడడం ప్రతి ఒక్కరిబాధ్యత అని సూచించారు.ఇఫ్తార్ విందులో ఖర్జూరాలు, పండ్లు,హలీమ్, పలావ్ వంటి వంటకాలను అందించారు. ఈకార్యక్రమానికి గ్రామపెద్దలు,వార్డు సభ్యులు,యువకులు మరియు పెద్దసంఖ్యలో ముస్లిం సోదరులు హాజరయ్యారు. అనంతరం ముస్లిం సోదరులు వారికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఇలాంటికార్యక్రమాలు సామాజిక ఐక్యతను మరింత బలపరుస్తాయని పలువురు గ్రామస్తులు అభిప్రాయపడ్డారు. సర్పంచ్ చేపట్టిన ఈచర్యకు ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్య నారాయణ రమా దేవి,దంపతులు, ఉపసర్పంచ్ ప్రశాంత్, వార్డు సభ్యులు నరేష్ అశ్విని కళ్యాణి బాబు, ముస్లిం పెద్దలుఇమామ్,షేక్ ఖలీల్, ఇలియాస్, నాగుల్, హుస్సేన్, నాగుల్ మీరా, తదితర ముస్లిమ్స్ సోదరులు గ్రామ పెద్దలు యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# 9 వ వార్డులో ఘనంగా హోలీ సంబరాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట పట్టణంలోని తొమ్మిదవ వార్డులో వార్డు కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న ఆధ్వర్యంలో హోలీ పండగ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే కాలనీలో చిన్నా పెద్ద భేదం లేకుండా చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువతీయువకులు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుని హోలీ పండుగలో పాల్గొన్నారు. కాలనీ వీధుల్లో డీజే పాటలతో రెయిన్ డ్యాన్సలతో ఎంజాయ్ చేశారు. రోడ్లు అన్ని రంగులమయం అయ్యాయి. కాంగ్రెస్ నాయకులు ఒకరికి ఒకరు రంగులు చల్లి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమం లో ఈదుల జానయ్య, నల్లగొండ మన్నెమ్మ, గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 25 వార్డులో హోలీ సంబరాలు

**సూర్యాపేట : నీలగిరి వార్త,**

సూర్యాపేట పట్టణంలోని 25 వ వార్డులో హోలీ సంబరాలను యువకులు పాల్గొని ఘనంగా నిర్వహించారు. సూర్యాపేట పట్టణంలోని 25 అవార్డులో యువత పెద్ద ఎత్తున పాల్గొని హోలీ సంబరాలను సహజరంగులతో ఒకరికొకరు రంగులు చల్లుకంటూ ఆనంద ఉత్సవాల మధ్యలో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని యువకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, భార్గవ్, శివ, జాఫర్, భారత్, తిరుమల్, వేణు, నాగేందర్, గోపీచంద్, శివ, జగన్ రామ్ చరణ్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.





# గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆద్వర్యంలో సహజసిద్ధమైన రంగులతో హోలి సంబరాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

హోలీ పండుగ సందర్భంగా సూర్యాపేట పట్టణంలోని ఎంజి రోడ్ లోని మహాత్మా గాంధి విగ్రహం వద్ద గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆద్వర్యంలో సహజసిద్ధమైన రంగులతో హోలి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం సూర్యాపేట పట్టణం లో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ చైర్మన్ ముప్పారపు నరేందర్, ప్రదాన కార్యదర్శి డాక్టర్ తోట కిరణ్, ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహదేవ్, హీరో షోరూం అధినేత రాచర్ల కమలాకర్, ముప్పారపు నాగేశ్వరరావు, ఉప్పల శ్రవణ్ కుమార్, యాద కిరణ్, అడ్వకేట్ శశిధర్, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, రాచకొండ శ్రీనివాస్, జూలకంటి నాగరాజు, గ్రీన్ క్లబ్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి అండగా ఉంటా

**- మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్**

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్...**

స్థానిక మున్సిపల్ పరిధిలోని 20 వ వార్డుకు చెందిన గుండ్ల శారమ్మమరణించిన విషయం తెలుసుకున్న మున్సిపల్ ఛైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఆమె మరణం ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. మరణించిన మహిళ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఆయనతో పాటు వార్డు సభ్యులు పండ్ల హుస్సేన్,దొంతగాని జగన్,తురక వీరబాబు,గుడెల్లి అంజి ,బత్తిని కృష్ణ,జానీమీయా,చిలకరాజు సైదులు, కుక్కల మధుబాబు,జీతు,రవీందర్, చల్లా నర్సింహారావు,చల్లా కొరివీరయ్య,కాశీం,గొట్టె లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# 33వ వార్డు లో కౌన్సిలర్ నాగుల వాసు ఆద్వర్యంలో ఘనంగా హోలి సంబరాలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

33 వ వార్డు లో గణేష్ చౌరస్తా వద్ద హోలి పండుగను కాలని వాసులతో కలిసి వార్డు కౌన్సిలర్ నాగుల వాసు ఘనంగా నిర్వహించారు. పిల్లలు, పెద్దలు పెద్ద సంఖ్యలో హోలి సంబరాలు జరుపుకున్నారు. గణేష్ చౌరస్తా వద్ద డి జె పాటలకు మహిళలు డాన్స్ లు వేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని సంతోషంగా హోలిని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ నాగుల వాసు సందడి చేశారు. వార్డులో తిరుగుతూ ప్రజలకు హోలి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మునగాలమండలంలో ఘనంగా రంగోలీ సంబరాలు

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:మార్చి 10:**

మునగాల:మండలంలోని రంగులపండుగ హెలీ సంబరాలు మంగళవారం అంబరాన్ని అంటాయి ప్రతి గ్రామంలో ప్రజలు సంతోషంగా హెలీ వేడుకలను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు చిన్నా పెద్ద తేడా లేకుండా ఒకరిపై మరొకరు రంగులను పులుముకొని హెలీశుభాకాంక్షలను తెలియజేసుకున్నారు ఉదయం నుండి అన్నిగ్రామాలతో పాటు గిరిజన తాండాలలో హెలీ సంబరాలు మిన్నంటాయి ప్రజల కేరింతల నడుమ లంబాడీల సాంప్రదాయ ఆటపాటలతో ఉత్సాహంగా నిర్వహించుకున్నారు, హెలీపండుగ నేపథ్యంలోకి వెళితే ఒకరోజు రాక్షస రాజు హిరణ్యకశిపుడు తనకుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణుమూర్తిని స్మరిస్తుంటే అది నచ్చని ఆయన ప్రహ్లాదుడిని మట్టుపెట్టాలనినిర్ణయించుకుంటాడు దాంతో రాక్షస సోదరి హెలికను పిలిచిఆమెకు ఉన్న శక్తితో ప్రహ్లాదుడిని మంటలో ఆహుతి చేయాలని,కోరుతాడు దాంతో ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకొనిమంటల్లోకి దూకుతుంది. అయితే విష్ణు మాయతో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయటపడగా హెలిక రాక్షసి మాత్రం ఆ మంటల్లోచనిపోతుంది హెలిక దహనమైన రోజునే హెలీ పండుగనునిర్వహించుకుంటామని పురాణ కథలు చెబుతున్నాయి... అంతకుముందు రోజు కామ దహనాన్ని కూడా గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు.



# శ్రీ ప్రసన్నాంజనేయస్వామివారికి పంచామృత అభిషేకం

**నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..**

మండల పరిధిలోని బూరుగడ్డ శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామివారి దివ్య క్షేత్రంలో ప్రతి మంగళవారం క్షేత్రపాలకుడైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం ఆకు పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగినది,ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు అర్చకులు హరీష్ కుమారా చార్యులు. మరియు ప్రదీప్ కుమార్. హనుమంతరావు. సత్యనారాయణ. వెంకటేశ్వరరావు. వీరస్వామి. మరియు లక్ష్మి. పుష్ప. అరుణమ్మ. కవిత. వైష్ణవి. ప్రవళిక. మరియు ఆలయ సిబ్బంది వై కిరణ్ గౌడ్. వై రమేష్. వై ఉపేందర్. తదితరులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# 24 వ వార్డులో ఘనంగా హోలి సంబరాలు

సూర్యాపేట పట్టణం లోని 24 వ వార్డు సీతారాంపురం లో వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ ఆధ్వర్యంలో హోలి సంబరాలు ఘనంగా నిర్వహించారు. వార్డు ప్రజలు పెద్దసంఖ్యలో హోలి సంబరాలలో పాల్గొని ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మన్నెం అరుణ మల్లేష్ , పవన్ ,విశాల్ ,సన్నీ, నరేందర్ , నాగరాజు ,శ్రవణ్ , చంటి తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ చైర్మన్ వెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు దంపతులకు బొడ్రాయి 8వవార్షికోత్సవ ఆహ్వానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 03**



మునగాల:కోదాడ పట్టణంలోని నాభి శిల బొడ్రాయి 8వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని కోదాడ మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ, వెంకటరత్నం బాబు దంపతులను బొడ్రాయి పునః ప్రతిష్ట కమిటీ సభ్యులు సోమవారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. ఈ నెల 10వ తేదీన మంగళవారం నిర్వహించనున్న వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని, ఆ రోజు తెల్లవారుజామున జరిగే జలాభిషేకం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. అనంతరం పున ప్రతిష్ట కమిటీ అధ్యక్షులు నాగుబండి లక్ష్మయ్య దంపతులను వార్షికోత్సవంలో పాల్గొనాలనికోరారు.ఈకార్యక్రమంలో, బొడ్రాయి పున్న ప్రతిష్ట కమిటీ సభ్యులు రైతుకమిటీ ముత్యాలమ్మ కమిటీసభ్యులు పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, పాశం శ్రీను,కోట వెంకటేశ్వరరావు, పందిరి సత్యనారాయణ,వట్టివేళ్ల రవీందర్ రెడ్డి,వేముల రాముడు, సుంకరి నాగయ్య,పెద్ద కోట వెంకటేశ్వరరావు, పారా వెంకటేశ్వర్లు, శేషు,ప్రసాద్, ధనమూర్తి, శ్రీనివాస్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో ఖాళీ అయినా రెండు రాజ్యసభ స్థానాలను కాంగ్రెస్ పార్టీ వికలాంగులకే కేటాయించాలి భారత వికలాంగులహక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 03**

మునగాల:తెలంగాణరాష్ట్రంలో ఖాళీ అయిన రెండు రాజ్యసభస్థానాలను, సమాజంలో అత్యంత వెనుకబడిన మరియు రాజ్యాధికారానికి దూరమై దుర్భర జీవితాలు గడుపుతున్న వికలాంగుల సామాజిక వర్గానికి అవకాశం కల్పించేలా కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకోవాలని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు, ఈమేరకు మంగళవారం మునగాల మండలం తిమ్మారెడ్డి గూడెంలో ఏర్పాటుచేసిన సంఘం మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 ఏళ్లు గడుస్తున్నా, నేటికీ వికలాంగుల సమాజం దుర్భర జీవితాలు గడపటానికి కారణం వికలాంగులకు చట్టసభల్లో రాజకీయ అవకాశాలు లేకపోవటమేనని ముఖ్యంగా సకలాంగుల రాజకీయ నాయకులు వికలాంగుల సమాజాన్ని కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే వాడుకుంటూ చట్టసభల్లో వికలాంగుల సమస్యలు వినిపించని కారణంగానే నేటికీ దేశంలో వికలాంగుల సమాజం తమ సమస్యల పరిష్కారానికై పోరాటాలు చేస్తూ ఉండవలసిన దారుణ పరిస్థితి వచ్చిందని వికలాంగుల సమస్యలను చట్టసభల్లో వినిపించాలంటే వికలాంగుల సామాజిక వర్గానికి చెందిన వారే చట్టసభల్లో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని. ముఖ్యంగా దేశంలో రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలు ఆస్తులు, అంతస్తులు ఉన్నవారికే రాజ్యసభ సీట్లు ఇస్తుండటం వల్ల సామాన్య వికలాంగులు అభివృద్ధికి దూరమవుతున్నారని. అందుకే తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న రెండు



స్థానాల్లో వికలాంగుల హక్కుల కోసం పోరాడే వ్యక్తులకు అవకాశం ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వికలాంగుల పట్ల తన చిత్తశుద్ధిని చాటుకునేలా ఈచారిత్రాత్మక నిర్ణయం తీసుకోవాలని గిద్దె రాజేష్ డిమాండ్ చేశారు. ఒకవేళ వికలాంగుల విజ్ఞప్తిని నిర్లక్ష్యం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈసమావేశంలో సంఘం రాష్ట్రఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, గుగులోతు సైదులు,విద్యార్థి సంఘం నాయకుడు నూక హరికృష్ణ, స్పెషల్ బీఈడీ అభ్యర్థుల సంఘంరాష్ట్ర నాయకులు వాంకుడోత్ లాల్ సింగ్, మునగాల మండలఅధ్యక్షుడు గోపిరెడ్డి మదన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నరసింహపురం గ్రామంలోనేడు జరిగే ఉచిత మెగావైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఉచిత మెగా వైద్య శిబిరం నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందజేయడమే లక్ష్యం
- గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 03**




మునగాల:మండలపరిధిలోని నరసింహపురం గ్రామంలో బుధవారం జరిగే స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్టు & నరసింహపురం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో, యశోద హాస్పిటల్, మల్కపేట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు గ్రామసర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేశారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, 4000/ రూపాయలు ఖరీదైన ఈసీజీ, 2 డి, ఈసీహెచ్వో, మరియు బిఎండి, టెస్టులు ఉచితంగా చేయబడునని, కార్డియాలజీ, డయాబెటిక్, ఆర్థో స్క్రీనింగ్ క్యాంప్, గుండె వ్యాధి నిపుణులు, జనరల్ వ్యాధి నిపుణులు, విచ్చేయుచున్నారని, కావున ప్రతి ఒక్కరు ఈ యొక్క క్యాంపును సద్వినియోగపరచుకోవాలని, గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ, నరసింహపురం గ్రామంతో పాటు, వివిధ గ్రామాల ప్రజలను కోరారు.

# ఘనంగా హోలీ పండుగ సంబరాలు పాల్గొన్న భూక్యా సురేష్ నాయక్





**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త**


మంగళవారం. ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 7,28,29,30 వ వార్డులలో జిల్లా మరియు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు ఘనం గా హోలీ పండుగను జరుపుకున్నారు.వసంత ఋతువుకు ఆహ్వానం...చెడుపై విజయం సాధించిన తరుణం రంగు రంగుల సంబురాల వేడుక...ప్రేమ, ఐక్యత, స్నేహానికి ప్రతీక.హానికరమైన రసాయనాలకు దూరంగా ఉండి, సహజ సిద్ధమైన రంగులను వాడి మనసులను సప్తవర్ణ శోభితం చేసుకోవాలని కోరుకుంటూ... జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ మరియు 7 వ వార్డు కౌన్సిలర్ బుర్ర మహేష్, 29 వ వార్డు కౌన్సిలర్ వెంపటి ఉమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు నూకల రామ్మోహన్ రెడ్డి, కొట్టం శిరీష రంజిత్ రెడ్డి,షాబాదు సైది రెడ్డి,కళ్లెం శేషిరెడ్డి,ఉపేంద్ర రెడ్డి, రాకేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, ప్రసాద్ రెడ్డి,నరేష్,రమేష్, కిరణ్,సతీష్ రెడ్డి,వెంపటి కోటయ్య, మురళి,శివలింగం,భద్రా చారీ తదితరులు ఉన్నారు

# దేవరకొండ పట్టణంలో ఒకవైపు చీకటి.. మరోవైపు వెలుతురు

**దేవరకొండ దేవరకొండ నీలగిరి వార్త**



దేవరకొండ పట్టణంలో గత సంవత్సర కాలంగా మునిసిపల్ పాలకవర్గ సభ్యులు లేకపోవడంతో అభివృద్ధి నోచుకోక విద్యుత్తు లైట్లు సైతం ఒకవైపు చీకటి ఒకవైపు వెలుతురు. కొనసాగుతూ వచ్చింది. పాలకవర్గం పదవి బాధ్యతలు స్వీకరించడం అనంతరం సైతం ఇదే పరిస్థితి నెలకొందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. దేవరకొండ ఐబి నుండి మీనాక్షి సెంటర్ వరకు డివెండర్



హైమాక్స్ లైట్లు ఉత్సవ విగ్రహాలుగా మారాయి. మీనాక్షి సెంటర్ నుండి వెలుగుతున్నప్పటికీ ఐబీ ప్రాంతమంతా చీకటిగా మారింది. ప్రధాన రహదారి పైనే ఈ విధంగా విద్యుత్తు లైట్ల గందరగోళం కనిపిస్తుంటే అంతర్గత రహదారుల పరిస్థితి మరింత దారుణంగా తయారయిందని తెలుస్తుంది. పట్టణానికి దూరంగా విసిరేసినట్లుగా ఉన్న కాలనీ లతోపాటు నరసన్నబాయి తండా గొల్లగూడెం లో పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కాలనీవాసులు అంటున్నారు.ఇకనైనా మున్సిపల్ అధికారులు స్పందించి ఐమాక్స్ డివెండర్ లైటును వేయాలని ప్రజలు విజ్ఞప్తులు చేస్తున్నారు.

# కారేపల్లి రేంజ్‌లో ఘనంగా ప్రపంచ వన్యప్రాణి దినోత్సవ వేడుకలు

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త**

కారేపల్లి, వన్యప్రాణులు మరియు మొక్కల ప్రాముఖ్యతను చాటిచెప్పే లక్ష్యంతో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని (డబ్ల్యూ డబ్ల్యూ డి) పురస్కరించుకొని, నేడు కారేపల్లి రేంజ్ పరిధిలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో మరియు మానవ జీవనానికి మద్దతు ఇవ్వడంలో వన్యప్రాణుల పాత్రను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.

**ముఖ్య అంశాలు:**

ఈ ఏడాది ఇతివృత్తం (తేమ): 2026 సుగంధ మొక్కలు: ఆరోగ్యం, వారసత్వం మరియు జీవనోపాధిని సంరక్షించడం" అనే నినాదంతో ఈ వేడుకలు జరిగాయి.ప్రజల భాగస్వామ్యం: కారేపల్లి రేంజ్ అటవీ శాఖ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అటవీ సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు.అధికారుల సందేశం: ఈ సందర్భంగా అటవీ అధికారులు మాట్లాడుతూ, భావి తరాల మనుగడ కోసం జీవవైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.మెరుగైన భవిష్యత్తు కోసం ప్రకృతిని మరియు వన్యప్రాణులను రక్షించుకుందాం అనే ప్రతిజ్ఞతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. అటవీ శాఖ, కారేపల్లి రేంజ్.





# రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

**దేవరకొండ నీలగిరి వార్త**



మైనర్ విద్యార్థులు వాహనాలను అతివేగంతో నడపడం ప్రమాదాలకు తావుతీస్తుందని పలువురు అంటున్నారు.దేవరకొండ హోలీ పండుగ వేళ దేవరకొండ పట్టణంలో తీవ్ర విషాదం నెలకొంది. స్నేహితులతో కలిసి రంగులు ఆడుకోవడానికి వెళ్తున్న క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదం ఒక విద్యార్థి ప్రాణాన్ని బలిగొనగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది.స్థానికులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దేవరకొండ పట్టణ సమీపంలోని ఉప్పు వాగు వద్ద ఈ ప్రమాదం జరిగింది. పదవ తరగతి చదువుతున్న శ్రీనివాసాచారి, కార్తికేయన్ అనే ఇద్దరు విద్యార్థులు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా, బైక్ అదుపు తప్పి రోడ్డు డివైడర్‌ను బలంగా ఢీకొట్టింది.చికిత్స పొందుతూ మృతిప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి క్షతగాత్రులను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, తలకు బలమైన గాయం కావడంతో కార్తికేయన్ పరిస్థితి ఆందోళనకరంగా మారింది. మెరుగైన చికిత్స కోసం అతడిని హైదరాబాద్‌కు తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో విద్యార్థి శ్రీనివాసాచారి ప్రస్తుతం ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు. అతని పరిస్థితి కూడా విషమంగానే ఉన్నట్లు సమాచారం.కుటుంబంలో విషాద ఛాయలు అలముకున్నాయి పండుగ పూట చిరుప్రాయంలో ఉన్న విద్యార్థి మరణించడంతో దేవరకొండలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అతి వేగం లేదా అజాగ్రత్తే ఈ ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా భావిస్తున్నారు.

# జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఘనంగా హోలీ సంబరాలు

- జగిత్యాల జిల్లా ప్రజలకు ,పోలీసు అధికారులకు, సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు - జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్

**జగిత్యాల టౌన్ మార్చి 03 నీలగిరి వార్త**

జిల్లా పోలీస్ కార్యాలయంలో హోలీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు మరియు సిబ్బంది తో ఉత్సహంగా, సంతోషంగా హోలీ వేడుకలు నిర్వహించడం జరిగింది. హోలీ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ గారు జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ రంగుల పండుగ హోలీ అందరికీ సంతోషం కలగాలని, మీ జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, వెలుగులను నింపాలని ఆకాంక్షించారు. ఈ యొక్క వేడుకల్లో డీఎస్పీలు వెంకటరమణ, రఘు చందర్, రాములు, సిఐలు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, మరియు ఎస్.ఐలు, ట్రాఫిక్ ఎస్ఐ లు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బతికుండగానే డెత్ సర్టిఫికెట్లు సృష్టించి రూ.1.52 కోట్లు కొట్టేశారు

**నీలగిరి వార్త మార్చి 03, పినపాక ప్రతినిధి.**




భద్రాచలం ఎల్ఐసీ బ్రాంచ్ కార్యాలయంలో భారీ మోసం వెలుగులోకి వచ్చింది. నకిలీ పత్రాలతో నిరుపేదలపై ఇన్సూరెన్స్ తీసుకుని.. ఆపై వారు చనిపోయినట్లుగా చిత్రీకరించి కోట్లు కాజేసినట్లు తెలిసింది. ఈ ఘరానా మోసం ద్వారా దాదాపు రూ. 1.52 కోట్లను కాజేసినట్లుగా తేలింది.బత్తికున్నవారి పేరు పై మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి భీమా సొమ్ము స్వాహా... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక నియోజకవర్గం. అశ్వాపురం మండలానికి చెందిన అలవాల వెంకటేశ్వర్లు మరియు సరస్వతి అనే ఏజెంట్లు ఓ ముఠాగా ఏర్పడ్డారు. ఎల్ఐసీ నిబంధనల్లో లొసుగులను ఆసారాగా చేసుకున్నారు. నేరుపేదల పేరిట నకిలీ పత్రాలతో పాలసీలు తీసుకున్నారు. అనంతరం వారు చనిపోయినట్లుగా తప్పుడు మరణ ధ్రువీకరణ పత్రాలను సృష్టించారు. అలా కోటిన్నర రూపాయలకు పైగా కాజేశారు. క్షేత్రస్థాయిలో విచారణ చేయాల్సిన యంత్రాంగం సైతం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం గమనార్హం.అంతా అయిపోయి, ఖజానా ఖాళీ అయ్యాక గానీ ఎల్ఐసీ బ్రాంచ్ నిర్వాహకులకు అసలు విషయం బోధపడలేదు. అంతర్గత తనిఖీల్లో ఈ అక్రమాలు బయటపడటంతో లబోదిబోమంటూ వారు పోలీసులను ఆశ్రయించారు. ప్రస్తుతం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# యువత క్రీడాకారులుగా ఎదగాలి

## చెరువుమాధారం మత్స్య సోసైటీ ఉపాధ్యాక్షుడు రాధాకృష్ణమూర్తి.

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లో యువత క్రీడాకారులుగా ఎదిగి గ్రామానికి పేరు తీసుకరావాలని చెరువుమాధారం మృత్స్యపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు. నామవరం లో జరిగిన క్రికెట్ పోటీలో ప్రథమ స్థానం సాదించిన మంగాపురం తండా జట్టును మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గ్రామీణ ప్రాంతా తండాకు చెందిన గిరిజనులు చదువులు, ఉద్యోగాలతో పాటు క్రీడలలో సత్తా చాటుతున్నారని. పేర్కొన్నారు.గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడలలోనే కాకుండా సామాజిక సేవలు, గ్రామాభివృద్ధిలో కీలకంగా పని చేయాలని సూచించారు. యువత మొత్తం కు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా క్రికెట్ జట్టు కు సహకరించిన రాధాకృష్ణమూర్తిని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.



# అపరమేధావి డా. గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో సదాశివపురంలో కూరగాయల పంపిణీ

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం సదాశివపురం గ్రామంలో అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి అభిమానుల సంఘం ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలకు కూరగాయల పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటివరకు 2 వేదికల మీద కూరగాయల పంపిణీ కార్యక్రమం జరిగినట్లు అభిమానుల సంఘ సభ్యులు తెలిపారు.సదాశివపురం ఉప సర్పంచ్ నాగెల్లి పుల్లమ్మ భర్త నాగెల్లి సైదులు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తి హాజరయ్యారు. అపర మేధావి దివ్యమూర్తి మాట్లాడుతూ సహాయం చేయాలనే ఆలోచన ప్రతి ఒక్క వ్యక్తికి రావాలని, సహృదయ భావాన్ని ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని సమాజంలో ఎవరు వంతుగా వారు తమకు తోచిన విధంగా ఇతరులకు సహాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగెల్లి పుల్లమ్మ చిర్రా బిక్షం, సదాశిపురం గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు సమాజంపై సమగ్ర అవగాహన ఎంపొందించుకోవాలి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హనుమకొండ సమ్మయ్యనగర్ ప్రాంతంలో విస్తృత సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక ప్రజలతో అనుసంధానం పెంపొందించడం విద్యార్థుల్లో సామాజిక బాధ్యతా భావం బలపరచడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ అంజన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలోని వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని సూచించారు. యువత సమాజ సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చైతన్యంతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల్లో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక స్పృహను పెంపొందిస్తాయని తెలిపారు.ఎన్ఎస్ఎస్ విభాగం అధికారిని డాక్టర్ శ్రీదేవి ఆధ్వర్యంలో పరిశుభ్రత కార్యక్రమం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన ర్యాలీ, స్థానిక ప్రజలతో చర్చలు నిర్వహించారు.






# హైవేపై ఆపదలో ఉన్నారా? ఒక్క కాల్‌తో మీ చెంతకే సాయం





**నీలగిరి వార్త నెలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా జాతీయ రహదారిపై ప్రయాణం అంటేనే వేగం.. ఉత్సాహం. కానీ, అదే ప్రయాణంలో అర్థరాత్రి వేళ నిర్జన ప్రదేశంలో వాహనం ఆగిపోతే? పెట్రోల్ అయిపోయినా లేదా ఇంజిన్ రిపేర్ వచ్చినా ఆ ఆందోళన వర్ణనాతీతం. ఇలాంటి కష్ట సమయాల్లో వాహనదా రులకు కొండంత అండగా నిలుస్తోంది జాతీయ రహదారుల సంస్థ (చీనాూ×) ప్రవేశపెట్టిన '1033' హెల్ప్ లైన్. పైనంపల్లి టోల్ ప్లాజా వద్ద ప్రత్యేక నిఘా కోదాడ - ఖమ్మం హైవేపై ప్రయాణించే వారికి పైనంపల్లి టోల్ ప్లాజా వద్ద అధికారులు ఈ సేవలను అత్యంత పకడ్బందీగా అమలు చేస్తున్నారు. కేవలం టోల్ వసూలు చేయడమే కాకుండా, ప్రయాణికుల భద్రత, సౌకర్యార్థం ప్రత్యేక బృందాలను రంగంలోకి దించారు. ఈ మార్గంలో ఎక్కడ సమస్య ఎదురైనా తక్షణమే స్పందించేలా వ్యవస్థను రూపొందించారు.

**ఒక్క కాల్.. నిమిషాల్లో ప్రత్యక్షం!**

మీ వాహనంలో ఇంధనం అయిపోయి హైవేపై నిలిచిపోయారా? ఆందోళన వద్దు. వెంటనే 1033 టోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేయండి. మీరు ఉన్న ప్రాంతాన్ని గుర్తిస్తే చాలు, నిమిషాల్లోనే చీనాూ× పెట్రోలింగ్ వాహనం మీ వద్దకు చేరుకుంటుంది.ఇంధన సాయం: కేవలం నిర్ణీత ధర చెల్లించి 5 లీటర్ల వరకు పెట్రోల్ లేదా డీజిల్ పొందవచ్చు.మెకానిక్ సేవలు: చిన్నపాటి రిపేర్లు ఉంటే అక్కడికక్కడే సరిచేసేలా మెకానిక్ సాయం కూడా అందుబాటులో ఉంటుంది .ప్రాణదాతగా అంబులెన్స్ సేవలుకేవలం వాహన మరమ్మతులే కాకుండా, ప్రమా దాలు జరిగినప్పుడు లేదా ప్రయాణంలో ఎవరికైనా ఆరోగ్యం క్షీణించినప్పుడు ఈ 1033 నంబర్ ప్రాణదాతగా మారుతోంది. 24 గంటలూ అందుబాటులో ఉండే అంబులెన్స్ సేవలు పైనంపల్లి టోల్ ప్లాజా నుండి వేగంగా స్పందిస్తూ ఎందరో ప్రాణాలను కాపాడుతున్నాయి. అధికారుల భరోసా"హైవే ప్రయాణికులు ఏ ఇబ్బంది పడకూడదన్నదే మా లక్ష్యం. ఇప్పటికే పైనంపల్లి వద్ద ఈ కార్యక్రమం విజయ వంతంగా కొనసాగుతోంది. ప్రయాణికులు ఈ నంబర్‌ను గుర్తుంచుకుని, ఆపద సమయంలో వినియోగించుకోవాలి" అని హైవే అధికారులు సూచిస్తున్నారు...

# 40 వ డివిజన్లో అర్హులైన నిరుపేద వితంతువులకు,వృద్ధులకు, వికలాంగులకు, ఒంటరి మహిళలకు, చేనేత,గౌడ వృత్తుల కలిగిన

## - పెన్షన్లు అందజేయాలి స్థానిక కార్పొరేటర్ మరుపల్ల రవి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

డివిజన్లోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు చెందిన వితంతువులకు వృద్ధులకు వికలాంగులకు ఒంటరి మహిళలకు చేనేత గౌడ వృత్తి కలిగిన వారందరికీ ప్రభుత్వం వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు మూడో తారీఖున ఉర్సు ప్రతాప్ నగర్ లో బి ఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి పార్టీ డివిజన్ కార్యదర్శి వనం కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడినారు నేటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు అర్హులైన వారందరికీ ఏ ఒక్కరికి పింఛను మంజూరు చేయడం లేదన్నారు ఎంతోమంది నిరుపేదలు అర్హులైన వారందరూ తమ జీవనం కొనసాగించుటకు పింఛన్ రూపాయలు ఎంతో అవసర పడతాయని ఎదురుచూసిన వారి ఆశలు అడియాసలు అవుతున్నాయని అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయకపోతే మార్చి 23 తారీకు వరంగల్ మహానగరపాలక సంస్థ ముందు బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం చేపడతామన్నారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ అప్రూవల్



అని చూపిస్తుంది తప్ప బ్యాంకులో డబ్బులు పడటం లేదన్నారు ఇట్టి సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ డివిజన్ కార్యదర్శి వనం కుమార్ నాయకులు మరుపళ్ల గౌతం,పోలేపాక రాజన్ బాబు, శెట్టి మోహన్, కుండె రాజు, టంటం నరసింహ, గుల్లెపల్లి కరుణ, అస్మా సమీనా, చీర రమేష్, గోనె మధు, అన్న శ్రీనివాస్, బొల్లం యాకయ్య, తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవం

## - యూనియన్లకు అతీతంగా వేడుక

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 3 :**

ఖమ్మం ప్రెస్ క్లబ్ 24వ వార్షికోత్సవ వేడుకలు మంగళ వారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లాలోని వివిధ జర్నలిస్టు యూనియన్లకు చెందిన సీనియర్, జూనియర్ విలేకరులు, జర్నలిస్టు నేతలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. తొలుత ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక నిర్వాహకులు, సీనియర్ జర్నలిస్ట్ మోత్కూరి వెంకటేశ్వర్లును స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి, నివాళులు అర్పించారు. ఈ వేడుకల సందర్భంగా 5 కిలోల భారీ కేక్‌ను కట్ చేసి జర్నలిస్ట్ లకు పంచిపెట్టారు. స్నేహసౌహార్ద వాతావ రణంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రెస్ క్లబ్ కుటుంబస్ఫూర్తిని ప్రతిబింబించింది. 24 ఏళ్ల ప్రస్థానంలో ప్రెస్ క్లబ్ సాధించిన విజయాలను స్మరించుకుంటూ, సీనియర్ జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకున్నారు. సభలో ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నామ పురుషోత్తం, టీజేఎఫ్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ (హెచ్-2843) అధ్యక్షుడు అంతోటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మల్లెల శిల్ప తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు దేవాలయం లాంటిదన్నారు. బాధితుల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కార మార్గాలు చూపడంలో ప్రెస్ క్లబ్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, హక్కుల సాధనకోసం యూనియన్లకతీతంగా ఇదే తరహాలో ఐకమత్యంతో పోరాడాల్సిన




అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, జిల్లా కోశాధికారి అర్వపల్లి నగేష్‌తో పాటు గెంటెల కుమార్, ఎలుగోటి వెంకట్, కప్పల మధు, నల్ల రాకేష్, జిల్లెల్ల మల్లేష్, షేక్ సోనియా, చిన్నంశెట్టి రాంబాబు, బుర్ర శ్రీనివాస్ కళ్యాణం, ప్రగాని గోపీచంద్, షేక్ నాగుల్ మీరా, వేల్పుల జ్యోతి, శీలం కరుణాకర్ రెడ్డి, గౌరవరపు జగదీష్ శ్రీనివాస్, మొగిలి నాగేశ్వరరావు, దునక శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# భూదాన్ నిర్వాసితులను ఇండ్లలోకి పంపే వరకు పోరాటం చేస్తాం





## - తుమ్మల, పొంగులేటి, భట్టి పేదల పక్షమే అంటే పోరాటంలో భాగస్వామ్యం కావాలి

## - బీసీ, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ విషాదారన్ మహరాజ్

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మార్చ్ 3:**

వెలుగుమట్ల భూదాన్ భూమిలో నిరాశ్రయులైన బాధితులను అంబేద్కర్ భవన్లో బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజు పరామర్శించినారు .వెలుగుమట్ల భూదాన్ భూముల్లో ఇండ్లు కూల్చబడిన ప్రదేశాన్ని సందర్శించి బాధితులకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని మీరు ధైర్యం గా ఉండాలని అన్నారు . బాధితులందరూ సంఘటితంగా ఉండి అన్ని పార్టీలతో ఉమ్మడి కార్యాచరణ కమిటీని వేసి నిర్వాసితులకు వెలుగుమట్లలోనే ఇల్లు కట్టించే వరకు న్యాయపరమైన ప్రజాస్వామ్య పోరాటం కొనసాగిస్తామని పోరాట కమిటీని అన్ని పార్టీల తో ఏర్పాటుచేసి పేదలకు ఇండ్లు కట్టించి వారినీ ఇండ్లలోకి పంపించేంతవరకు వెనకడుగు వేసేది లేదని బీసీ ఎస్సీ ఎస్ టి రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ తెలియజేశారు . అగ్రవర్ణ ఆధిపత్యంలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు నిలవా నీడ లేకుండా చేసిన ప్రభుత్వం దోషిగా నిలబడిందని వెంటనే వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో పొడకంటి రాంబాబు , ఖమ్మం జిల్లా కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వర రావు , కో కన్వీనర్లు జక్కుల రాజేష్ , కటకం వెంకటలక్ష్మి , వీర్నారీ మహిళ జిల్లా అధ్యక్షులు పి ఆర్ ఆర్ దేవి , ఆంటోనీ సురేష్ , కొర్లపాటి వీర రాఘవులు , నాగేశ్వరావు , నర్ల శేషయ్య ముదిరాజ్ , రావుల హనుమంతరావు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోలీ సంబరాలు





**ఉమ్మడి జిల్లా ప్రజలకి నీలగిరి వార్త.**


రామారెడ్డి మండల కేంద్రంలో మంగళవారం రోజున హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు. రామారెడ్డి గ్రామంలో రామాలయం మరియు శివాలయం దగ్గర నుండి హోలీ సంబరాలను మిత్రులు అందరూ కలిసి ఒకరికి ఒకరు అలై బలై చేసుకుని రంగులు పూసుకున్నారు. అనంతరం రామారెడ్డి గ్రామంలో నూతన పాలకవర్గం మరియు వార్డు సభ్యులు మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు వివిధ పార్టీల గ్రామ అధ్యక్షులు వివిధ సంఘాల యూత్ అధ్యక్షులు భారీ ఎత్తున పాల్గొని హోలీ సంబరాలను వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంవత్సరానికి ఒకసారి వచ్చిన హోలీని మాతా కొత్త మిత్రుడు దూర ప్రాంతంలో ఉన్నటువంటి మిత్రులు అందరూ కలిసి వారి యొక్క మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం హోలీ సంబరాలలో పాల్గొని వ్యక్తిగత జీవితం గురించి స్నేహితులు మాట్లాడుకోవడం జరిగింది. అలాగే కుటుంబ విషయాలను గ్రామం యొక్క అభివృద్ధి విషయాలను రాబోయే రోజుల్లో గ్రామ అభివృద్ధికి యువత అందరం కలిసి మన గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని చర్చించుకున్నారు. హోలీ సంబరాలను రామాలయం మొదలుకొని



గ్రామంలో వివిధ చావడీలు వద్ద స్నేహితులతో కలిసి బ్యాండ్ మేళాలు మరియు డీజే బాక్సులు ఏర్పాటు చేసే నృత్యాలు చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో పెద్ద చిన్న లేకుండా అందరూ ఆనందంతో హోలీ సంబరాలను ఘనంగా నిర్వహించారు.

# వేములవాడ నూతన డిఎస్పిగా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని వేములవాడ సబ్ డివిజన్ కార్యాలయంలో నూతన డిఎస్పిగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం ఉదయం కార్యాలయానికి చేరుకున్న ఆయనకు అధికారులు, సిబ్బంది ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రజల భద్రత శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# కామారెడ్డి ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపిన మొగిలిపల్లి భూమేష్ గుప్త

**కామారెడ్డి:నీలగిరి వార్త**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



రంగుల పండుగ హోలీని పురస్కరించుకుని కామారెడ్డి పట్టణ ప్రజలకు ప్రముఖ సేవా తత్పరులు, పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడు మొగిలిపల్లి భూమేష్ గుప్త ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆకాశంలోని ఇంద్రధనస్సులో ఉండే ఏడు రంగుల వలె, ప్రజలందరి జీవితాలు కూడా సుఖసంతోషాలతో, రంగులమయంగా విరాజిల్లాలని ఆకాంక్షించారు. ఈ పండుగ అందరి ఇళ్లలో వెలుగులు నింపాలని ఆయన కోరారు.

# వేములవాడ పట్టణంలో పిచ్చికుక్కల బెడదపై మున్సిపల్ పాలక వర్గం తక్షణ చర్యలు అవసరం







**- మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్, 9వార్డు కౌన్సిలర్ రామతీర్థపు మాధవి రాజు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో పిచ్చికుక్క దాడి ఘటనపై మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం పట్టణంలోని పలు ప్రాంతాల్లో కుక్క దాడికి గురై గాయపడి సుమారు 25 మందికి పైగా చికిత్స పొందుతున్న వేములవాడ ఏరియా ఆసుపత్రి ని సందర్శించిన మాధవి రాజు, ప్రతి ఒక్కరికీ సముచిత వైద్యం అందేలా చూడాలని వైద్యులను కోరారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం ఉన్నత వైద్య కేంద్రాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "పట్టణంలో వీధి కుక్కల సమస్య నియంత్రణలో లేకపోవడం బాధాకరం. కుక్కలు తీవ్రమైన అనారోగ్యనికి గురై రక్తస్రావం జరుగుతున్న దృశ్యాలు దేవాలయ పరిసర ప్రాంతాల్లో పట్టణ ప్రాంతాల్లో సంచరిస్తున్నాయి ముఖ్యంగా స్కూల్ లకు వెళ్లే చిన్నారుల భద్రతపై తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు ఒక వేళ ఈ కుక్కలు కారిస్తే సరియైన టైమ్ లో టీకాలు తీసుకోకపోతే తీవ్రమైన రేబిస్ వ్యాధి వ్యాప్తి చెంది చనిపోయే పరిస్థితుల ప్రమాదం పొంచి ఉంటుంది.లిచ కావున ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు తక్షణమే సమగ్రమైన చర్యలు చేపట్టాలి. వీధి కుక్కల పట్టివేత, శస్త్రచికిత్సలు (నాదీజ కార్యక్రమం), టీకాలు వేయడం వంటి కార్యక్రమాలను క్రమబద్ధంగా అమలు చేయాలి. పట్టణ ప్రజల ప్రాణ భద్రతకు ఎలాంటి లోటు ఉండకూడదు," అని పేర్కొన్నారు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, చిన్నారులను ఒంటరిగా బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వేములవాడలో శివకళ్యాణోత్సవాల ఏర్పాట్లపై ఈవో సమీక్ష సమావేశం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో జరగబోయే స్వామివారి శివ కళ్యాణోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు సన్నాహాలు వేగవంతం చేశారు ఈ సందర్భంగా ఆలయ ఈఓ రమాదేవి ఇంజనీరింగ్ విభాగం అధికారులు, ఆలయ అర్చకులు, ఉద్యోగులు మరియు సంబంధిత విభాగాల సిబ్బందితో కలిసి ఈరోజు తన చాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు ఉత్సవాల సమయంలో ఆలయానికి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఈవో ఆదేశించారు. శ్రీ భీమేశ్వరస్వామి ఆలయంలో దర్శన ఏర్పాట్లు, పార్కింగ్ సదుపాయం, తాగునీరు, పారిశుధ్య పనులు,విద్యుత్ సరఫరా, భద్రతా ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. శివకళ్యాణోత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని మరింత పెంపొందించేలా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఈఓ రమాదేవి స్పష్టం చేశారు.





# విజ్ఞాన విహార యాత్రకు వెళ్లిన సనుగుల పాఠశాల విద్యార్థులు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం సనుగుల ప్రాథమిక పాఠశాల సనుగుల విద్యార్థులను ఉపాధ్యాయులు విజ్ఞాన విహార యాత్రకు తీసుకు వెల్లారు ఈ విజ్ఞాన విహార యాత్రలో భాగంగా వరంగల్ జిల్లాలోని రామప్ప. లక్నవరం, భద్రకాళి గుడి, వెయ్యి స్థంబాల గుడి, వరంగల్ కోట, ఏకశిల పార్క్ వంటి చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యం కలిగిన ప్రదేశాలను సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ ఈ యాత్రలో విద్యార్థులు చరిత్ర, శిల్పకళ, ప్రకృతి సౌందర్యం గురించి ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం పొందారని మొదటగా విద్యార్థులు రామప్ప దేవాలయం ను సందర్శించి కాకతీయుల కాలంలో నిర్మించబడిన ఈ ఆలయం తన అద్భుత శిల్పకళా వైభవంతో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిందని శిల్పాలపై ఉన్న సున్నితమైన చెక్కటాలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి అనంతరం లక్నవరం సరస్సు వద్ద ప్రకృతి సోయగాలను ఆస్వాదించారు. పచ్చని అడవుల మధ్య విస్తరించి ఉన్న ఈ సరస్సు విద్యార్థులకు ఆహ్లాదకరమైన అనుభూతిని అందించడమే కాకుండా సరస్సులో బోటింగ్ చేసి ప్రకృతి సోయగాలను తిలకించి ఆనంద హేలనలు చేషారు ప్రకృతి పరిరక్షణకు అవసరంపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తరువాత భద్రకాళి దేవాలయం ను దర్శించారు కాకతీయుల కాలానికి చెందిన ఈ పురాతన దేవాలయం ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తోందని ఆలయ చరిత్రను గురువులు వివరించారు.చివరిగా వెయ్యి స్థంబాల గుడిని సందర్శించి శిల్పకళా నైపుణ్యానికి నిదర్శనంగా నిలిచిన ఈ ఆలయం విద్యార్థులకు విశేష ఆకర్షణగా నిలిచిందని ఈ విజ్ఞాన విహార యాత్ర ద్వారా విద్యార్థులు పుస్తకాలలో చదివిన విషయాలను ప్రత్యక్షంగా చూసి మరింత అవగాహన పొందారని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిష్మ, ఎగోళం మాధవి, యాస నవ్య విద్యార్థులు పాల్గొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు యాత్రను విజయవంతంగా నిర్వహించినందుకు సంతోషం వ్యక్తం చేశారు.







# కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ కి పదవి గండం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణ ప్రథమ పౌరురాలు ఇప్ప ఉమారాణి మున్సిపల్ కౌన్సిలర్ ఎన్నిక చెల్లదంటూ వారి రాజకీయ ప్రత్యర్థి రంగ మాధవి ఈరోజు కామారెడ్డి జిల్లా న్యాయస్థానంలో కేసు దాఖలు చేశారు.కామారెడ్డి మున్సిపాలిటీ 38 వార్డులోంచి స్వతంత్ర అభ్యర్థిగాపోటీచేసిన ఇప్ప ఉమారాణి రాష్ట్ర ఎన్నికల నియమాల కి వ్యతిరేకంగా, నిబంధనలకు విరుద్ధంగా కేవలం మూడు ఓట్ల తేడాతో ఎన్నికయ్యారని వారి రాజకీయ ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈరోజు కామారెడ్డి జిల్లా న్యాయస్థానంలో కేసు నంబర్ జుూజుజ. ూూ 1 ూఖీ 2026 ద్వారా దాఖలు చేసిన ఎలక్షన్ పిటిషన్ ఈరోజు కోర్టులో అడ్మిట్ అయింది. ఈ నేపథ్యంలో ఈ కేసుని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్.విఆర్ఆర్. ప్రసాద్ విచారణకు స్వీకరించారు. దీంతో శ్రీమతి ఉమారాణి కౌన్సిలర్ ఎన్నిక విషయంలో తనకు వ్యతిరేకంగా తీర్పు వస్తే మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన ఉమారాణి శ్రీనివాస్ కి పదవి గండం ఏర్పడుతుంది.మున్సిపల్ చైర్ పర్సన్ కోర్టు కేసు కామారెడ్డి జిల్లా కేంద్రంలో హాట్ టాపిక్ గా మారింది.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# హోలీ వేడుకల్లో మల్లోజుల వేణుగోపాల్ దంపతులు

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా హోలీ పండుగ జరుపుకుంటాం. కులమతాలకు అతీతంగా, సోదరభావంతో జరుపుకునే రంగుల పండుగ పురస్కరించుకొని ప్రజలందరికీ హోలీ పండుగ హృదయపూర్వక శుభాకాంక్షలను తెలిపారు మల్లోజుల వేణుగోపాల్ రావు, తారక్క దంపతులు. మహారాష్ట్రలోని అత్యున్నత పోలీస్ అధికారుల పర్యవేక్షణలో ఉన్న ప్రత్యేక కేంద్రం. అక్కడ పోలీస్ అధికారుల నిఘా నీడలో ఉన్న లొంగిపోయిన మావోయిస్టులు ఇన్వెస్టిగేషన్, ఇంటరాగేషన్ వంటి ఇబ్బందులు లేకుండా ఆనందంగా గడపటం స్పష్టంగా కనిపిస్తుంది. ఇటీవల లొంగిపోయిన యువ మావోయిస్టులు మంగళవారం ఉదయం హోలీ పండుగ సందర్భంగా ఉదయం ఐదు గంటల నుంచి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అందరు ఆప్యాయంగా దాదా అంటూ పిల్చుకునే మల్లోజుల వేణుగోపాల్ రావు తారక్క దంపతులకు యువత రంగులు పూసి సంబరాలు చేసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రత్యేక చొరవ, పోలీస్ అధికారుల సహకారంతో జనజీవన స్రవంతిలోకి వచ్చిన మాజీ మావోయిస్టులు సంబరాలు చేసుకోవడం అక్కడ అందరి దృష్టిని ఆకర్షించింది. ఈ సందర్భంగా మల్లోజుల వేణుగోపాల్ రావు తారక్క దంపతులు అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



# లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

రోడ్డుపై ఓవర్‌టేక్ చేస్తూ వెళ్తున్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొంది. ఈ ఘటన సదాశివనగర్ మండలం మర్కల్ శివారులో మంగళవారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. కామారెడ్డి డిపోకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సు నిజామాబాద్ నుంచి కామారెడ్డి వస్తోంది. సదాశివనగర్ మండలం మర్కల్ శివారులో బస్సు వెనకాల ఉన్న లారీ రెండుసార్లు బస్సును ఓవర్ టేక్ చేసింది. ఈ క్రమంలో బస్సును తాకుతూ లారీ వెళ్లింది. దీంతో డ్రైవర్ వైపు బస్సు ముందుభాగం పాక్షికంగా ధ్వంసమైంది. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 13 మందికి స్వల్పంగా గాయాలయ్యాయి. వెంటనే వారిని 108 వాహనంలో కామారెడ్డి జీజీహెచ్ కు తరలించారు. ప్రమాద సమయంలో బస్సులో 26 మంది ఉన్నట్టుగా సమాచారం.






# జెపిఆర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## - కృష్ణసాగర్ సర్పంచ్ తాటి వాణి

## - వలస ఆదివాసీలకు దోమతెరలు పంపిణీ

**నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 03, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం, కృష్ణ సాగర్ పంచాయితీ సర్పంచ్ తాటి వాణి..సమాజంలోని పేదలకు సేవచేయాలనే తపన అందరిలో రావాలని వాణి పేర్కొన్నారు. మంగళవారం'జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణ సాగర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గంగరాజు గుంపు (ఉర్ల దోసపాడు)వలస ఆదివాసీ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచి తాటి వాణి పాల్గొని సుమారు 45 కుటుంబాలకు దోమ తెరలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు .సమాజ సేవలో ఎనలేని సంతృప్తి దాగివుంటుందని ప్రతీ ఒక్కరూ ప్రస్తుత రోజుల్లో అభాగ్యులకు ఏదో రూపంలో అండగా నిలబడలన్నారు. ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు ఏజెన్సీలో వారి సేవలు అభినందనీయంమని ప్రసంసించారు. అనంతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు మాట్లాడుతూ...ప్రజల అవసరాలను గుర్తించి రానున్న రోజుల్లో పేదలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్ పద్దం రాజు పోడియం సాంబశివరావు కనితి దేవప్రసాద్ బాదావత్ లోక్యగారు ఉర్లదోసపాడు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# ఇంధన ట్యాంకర్లపై దొంగల కన్ను మూడు గ్రామాలకు అగ్ని ముప్పు..!!



- మొగిలిపాడు, బద్రిపల్లి, మల్యాలపల్లి గ్రామాల ప్రజల్లో భయం..
- ట్యాంకర్ల నుంచి లీకేజీ పెద్ద ప్రమాదం తప్పదని గ్రామస్తుల ఆందోళన..
- బద్రిపల్లి సమీపంలో దుండగులను వెంటాడిన గ్రామస్తులుడ బకెట్లు,క్యాన్స్ వదిలేసి పరారైన దొంగలు.

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: మార్చ్ 3 :**

ప్రభుత్వ ఇంధన సరఫరా వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని కొందరు దుండగులు అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఇంధన నిల్వ కేంద్రాలకు తరలిస్తున్న పెట్రోల్, డీజిల్ ట్యాంకర్లను మార్గమధ్యంలో ఇంధనం దొంగిలిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డిపో కి వెళ్తున్న ట్యాంకర్లే ఈ దొంగల ప్రధాన లక్ష్యంగా మారాయని సమాచారం. మార్గంలో ఒంటరి ప్రదేశాలను చూసి ట్యాంకర్ల నుంచి అక్రమంగా ఇంధనం తీసుకుంటున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. ఈ చర్యల కారణంగా మొగిలిపాడు, బద్రిపల్లి, మల్యాలపల్లి గ్రామాలు తీవ్రమైన ప్రమాద ముప్పులో ఉన్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకర్ల నుంచి ఇంధనం తీసే సమయంలో లీకేజీ జరిగితే ఒక్క చిమ్మురు కూడా భారీ అగ్ని ప్రమాదానికి దారితీసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇటీవల బద్రిపల్లి సమీపంలో రైల్వే ట్యాంకర్ నుంచి ఇంధనం దొంగిలిస్తున్న దుండగులను గ్రామస్తులు గుర్తించి వెంటాడిన ఘటన ఉద్రిక్తతకు దారితీసింది. గ్రామస్తులు దగ్గరపడడంతో దుండగులు బకెట్లు, పెట్రోల్‌డీజిల్‌ను అక్కడే వదిలి పరారైనట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఇంధనం కారిపోతే గాలిలో ప్రమాదకరమైన



విషవాయువులు వ్యాపించే అవకాశముండటంతో సమీప గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. సమీప ఇళ్లు, పంట పొలాలు, వందలాది కుటుంబాల ప్రాణాలు ప్రమాదంలో పడే పరిస్థితి ఉందని వారు చెబుతున్నారు.

ఈ ఘటనలతో ట్యాంకర్ల భద్రతపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ సక్రమంగా జరుగుతుందా? రాత్రి సమయంలో గస్తీ ఎందుకు ఉండటం లేదు? అనే ప్రశ్నలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. "ప్రమాదం జరిగిన తర్వాత కాదుడ ముందుగానే చర్యలు తీసుకుని మా గ్రామాల భద్రతను కాపాడాలి" అంటూ మొగిలిపాడు,



బద్రిపల్లి, మల్యాలపల్లి గ్రామాల ప్రజలు అధికారులను కోరుతున్నారు.

ఇది కేవలం దొంగతనం సమస్య మాత్రమే కాదుడ ప్రజల ప్రాణ భద్రతకు సంబంధించిన అత్యంత కీలక అంశంగా భావించి అధికారులు తక్షణమే స్పందించి కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు





- అధికారులు, సిబ్బందితో కలిసి ఆనందాన్ని పంచుకున్న జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో హోలీ పండుగ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, ఒకరికొకరు రంగులు పూసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నిరంతరం విధి నిర్వహణలో బిజీగా ఉండే సిబ్బందిలో నూతనోత్సాహాన్ని నింపేలా ఎస్పీ స్వయంగా వారితో కలిసి ఆనందాన్ని పంచుకోవడం ఈ వేడుకల్లో విశేషం.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ, పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రంగుల పండుగ హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐక్యత మరియు కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. వృత్తిరీత్యా ఎంతో ఒత్తిడితో కూడిన విధులను నిర్వహించే పోలీసు కుటుంబంలో ఇటువంటి వేడుకలు సభ్యుల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను మరింత పటిష్టం చేస్తాయని ఆయన పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహ రెడ్డి, కామారెడ్డి ఏఎస్పీ బి. చైతన్య రెడ్డి ఐపిఎస్, పిసిఆర్ సిఐ నరేష్, కామారెడ్డి టౌన్ ఎస్.హెచ్.ఓ నరహరి, సదాశివ నగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, ఆర్.ఐ లు నవీన్ కుమార్, కృష్ణ మరియు జిల్లాలోని ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# పచ్చదనం, పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

## గ్రామాల పరిశుభ్రతకు సహకరించాలి

## ప్రజల భాగస్వామ్యంతోనే సమగ్ర అభివృద్ధి

## ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త ప్రతినిధి**







తోనే గ్రామాలు సమగ్ర అభివృద్ధి సాధ్యమని, గ్రామాల పరిశుభ్రత కు ప్రజలందరూ సహకరించాలని కామేపల్లి మండలం, ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు. సోమవారం ముచ్చర్ల గ్రామం లోని వివిధ వార్డులు, ప్రధాన రహదారులలో పంచాయతీ సిబ్బంది ఆధ్వర్యంలో పరిశుభ్రత పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాయ్ లూసీ మాట్లాడుతూ.. ప్రజల సహకారంతో "స్వేచ్ఛ తెలంగాణ" నెరవేరుతుందని, దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వా మ్యం కావాలని, చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా ఇంట్లో చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకుని చెత్తబుట్ట లోనే వేయాలని అన్నారు. గ్రా మపంచాయతీ ట్రాక్టర్ వచ్చినప్పుడు వారికి ఇవ్వాలని, అలా చేయక పోతే గ్రామం అపరిశుభ్రంగా ఉండడంతో దోమలు వ్యాపించి విషజ్వరాలు, ఇతర వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రేగళ్ల ఉమా, పంచాయతీ కార్యదర్శి పి. అనురాధ, పంచాయతీ సిబ్బంది అనంత రాములు, పుల్లయ్య, మల్లికార్జున్, శివ, నాగరాజు, హైమద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల అక్రమ అరెస్టుకు నిరసన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : ఆడపడుచులు మహిళా సాధికారత అంటూనే చర్చలకు పిలుస్తామని అర్ధరాత్రి పూట రోడ్డుపై పడుకోబెట్టి కరెంటు తీసి తెల్లవారుజామున అరెస్టులు చేసి జిల్లాలకు జిల్లాలు దాటించినా ఘనత చంద్రబాబు కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. సుందర్ బాబుతీవ్రంగా విమర్శించారు. మంగళవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో అంగన్వాడీల అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా సుందర్ బాబు మాట్లాడుతూఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న అంగన్వాడీలు వెను తిరగకుండా పోరాడుతున్నారు 2024 జున్ నుండి జీతాలు పెంచుతామని చెప్పి2 సంవత్సరాలైనా ప్రభుత్వం స్పందించకపోవడంతో విజయవాడ ధర్నా చౌక్ లో తమ న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలు నిరవధిక ధర్నా చేపట్టారన్నారు. తప్పు ప్రభుత్వం వైపు పెట్టుకుని శాంతియుతంగా తమ సమస్యలు పరిష్కారం చేయమన్న అంగన్వాడీలను అరెస్టు చేయడమేమిటిని ప్రశ్నించారు కనీస వేతనం ఇవ్వలేని ప్రభుత్వం సంక్షేమ పథకాలు అయినా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై లేదా అన్నారు ఎమ్మెల్యేలు మంత్రులు జీతాలు పెంచుకున్నప్పుడు చిరుద్యోగులకు జీతాలు పెంచాల్సిన అవసరం లేదా అని అడిగారు అంగన్వాడీల కోర్కెలు సమంజసమని చెప్పిన ప్రభుత్వం ఎందుకు ఇంకా సమయం అడుగుతుందని మీ ఆడపడుచులు అయితే ఇలా అరెస్టు చేసి అర్ధరాత్రి పూట తరలిస్తారా అని అంగన్వాడీలు అడుగుతున్నారని అన్నారు




తక్షణం అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని 42 రోజుల సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కంటి అదనంగా వేతనాలు అమలు చేయాలని సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు పి విజయ కుమారి జి సుశీల ఏ శ్రీదేవి సిహెచ్ బ్రహ్మమ్మ సిహెచ్ భవాని ఏ అమరావతి నాగమణి వి.శ్రీదేవి నాయకత్వం ఆధ్వర్యంలో అంగన్వాడీ ఆయాలు టీచర్లు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది ప్రజా ఆరోగ్యానికి భరోసా

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ప్రజా ఆరోగ్యానికి భరోసాగా ముఖ్యమంత్రి సహాయనిధి నిలుస్తుంది అని దీని ద్వారా పేద మధ్యతరగతి వర్గాలకు చెందిన ప్రజలకు ఆర్థికంగా చేయూత లభిస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం కొవ్వూరు మరియు తాళ్లపూడి మండలాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన రూ. 1,70,000/- ల విలువ గల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే ముప్పిడివెంకటేశ్వరరావు ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం అర్హులైన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ దాయన రామకృష్ణ కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు బేతిన నారాయణ , సొసైటీ అధ్యక్షులు నాయుడు వీర్రాజు , కూచిపూడి గణపతి , పాకా జయరాం , కండెల్లి రామారావు , మద్దూరు ఎంపీటీసీ , కురుకూరి శివరామ కృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# డాక్టర్ గూడూరి వైద్య సేవలు వైసిపి పార్టీకి బలం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అందిస్తున్న వైద్య సేవ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఎంతో బలాన్ని ఇస్తున్నాయని కొవ్వూరు నియోజకవర్గం వైసిపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ నాయకత్వంలో పలువురు కొవ్వూరు నియోజవర్గ నాయకులు మంగళవారం విజయభారతి చెస్ట్ ఇనిస్ట్యూట్ లో డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ను కలిశారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అఖండ విజయాన్ని సాధించనుందని, పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి చేసే వరకు అకుంఠిత దీక్షతో తామంతా పని చేస్తామని ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ తో చెప్పారు. కూటమి ప్రభుత్వ కల్లబొల్లి



హామీలను ప్రజలు గుర్తించి...జగన్మోహన్ రెడ్డి మళ్ళీ సీఎం అయినప్పుడే సంక్షేమం అందుతుందని ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ని గెలిపించడంతోపాటు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరేసే విధంగా తామంతా సంస్థాగతంగా కలిసికట్టుగా పనిచేస్తామని ఈ సందర్భంగా వారు . డాక్టర్ గూడూరి శ్రీనివాస్ అందిస్తున్న వైద్య సేవలు పార్టీకి ప్రజల్లో గర్వకారణంగా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ, కొవ్వూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టూరి అన్నవరం, ఆర్టిఐ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేశవరపు ఆదిశేషు, నాయకులు రామాయణం త్రిమూర్తులు, చాగల్లు ఎంపీటీసీ ఇంటి బాలకృష్ణ వేణి పాల్గొన్నారు.

# విద్యార్థినిలకు మహిళా భద్రత చట్టాలపై అవగాహన

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం గజ్జరం గ్రామంలో డీసీఎం హోమ్ లో మంగళవారం విద్యార్థినిలకు మహిళా భద్రత చట్టాలపై ఎస్సై రామకృష్ణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిసరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అనుమానితలపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని బాలికలకు గుడ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగి ఉండాలని ఆపద సమయంలో పోలీసుల సహాయం తీసుకోవాలని విద్యార్థినీలకు ఎస్సై సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ హోమ్ సిబ్బంది పాల్గొన్నారు.




# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై పోలీసుల మెరుపు దాడి

## రెండు ఆటోలు, 39 బస్తాల బియ్యం స్వాధీనం

**కరప, మార్చి 03**
**నీలగిరి వార్త ప్రతినిధి**

మండలంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళవారం తెల్లవారు జామున కరప ఎస్ఐ తోట సునీతకు అందిన ముందస్తు సమాచారం మేరకు పెనుగుదురు బ్రిడ్జి సమీపంలో నిర్వహించిన తనిఖీల్లో భారీగా బియ్యం పట్టుబడింది. వివరాల్లోకి వెళ్తే.. మంగళవారం తెల్లవారుజామున సుమారు 5.00 గంటల సమయంలో, కరప ఎస్ఐ తోట సునీత తన సిబ్బందితో కలిసి పెనుగుదురు బ్రిడ్జి వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో కరప సివిల్ సప్లై తాసిల్దార్ భద్రరావు కూడా పాల్గొన్నారు. కాకినాడ వైపు నుంచి ద్రాక్షారామం వైపు వెళ్తున్న రెండు అనుమానాస్పద ఆటోలను అధికారులు అడ్డుకుని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ క్రమంలో ఆటోల్లో అక్రమంగా తరలిస్తున్న ప్రభుత్వ రేషన్ బియ్యాన్ని గుర్తించారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందజేస్తున్న ఈ బియ్యాన్ని ప్రైవేట్ మార్కెట్‌లో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు. మొత్తం 39 బస్తాల రేషన్ బియ్యంతో పాటు రవాణాకు ఉపయోగిస్తున్న రెండు ఆటోలను అధికారులు అక్కడికక్కడే సీజ్ చేశారు. పట్టుబడిన బియ్యం, వాహనాల మొత్తం విలువ సుమారు రః. 3,87,860/- ఉంటుందని



అధికారులు అంచనా వేశారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఆటో డ్రైవర్లను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. ప్రభుత్వ సొమ్మును పక్కదారి పట్టిస్తూ, నిరుపేదల కడుపు కొట్టే ఇలాంటి అక్రమ వ్యాపారాల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, నిరంతరం తనిఖీలు కొనసాగుతాయని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టు పై ఐ టి డి ఏ ముందు అంగన్వాడి సిబ్బంది ఆందోళన

**చింతూరు నీలగిరి వార్త ప్రతినిధి మర్చి 3**

అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని విజయవాడలో శాంతియుతంగా చేపట్టిన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకొని అక్రమంగా అరెస్టు చేయటం హేయమైన చర్య అంటూ మంగళవారం చింతూరు ఐటిడిఏ ముందు సిఐటియు ఎఐటియుసి ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, నినాదాలు చేస్తూ ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి హెల్పర్ లు షఫీ, సావిత్రి, రాములమ్మ, దుర్గ.




# సౌభ్రాతృత్వానికి ప్రతీకగా రంజాన్ తోఫాపంపిణీ

## - ఎమ్మెల్యే టిడిపి ఇన్చార్జ్ రామరాజు

**నర్సాపురం మార్చి 3**
**నీలగిరి వార్త ప్రతినిధి**


నరసాపురం నియోజకవర్గం నరసాపురం పట్టణానికి.. చెందిన అంజుమన్ కమిటీ సెక్రటరీ..ఎం.డి దావుద్ ఖాన్..మరియు వారి సోదరుల ఆధ్వర్యంలో పేద ముస్లింలకు రంజాన్ తోఫా నిత్యావసర సరుకులు, బట్టలు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నరసాపురం నియోజకవర్గం శాసనసభ సభ్యులు బోమ్మడి నాయకర్ నరసాపురం నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ పండుగ పరస్పర ప్రేమ, సోదరభావం, దాతృత్వానికి ప్రతీక అని పేర్కొన్నరూ సమాజంలో అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరుల అభివృద్ధి మరియు సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. మానవత్వం, ఐక్యత, శాంతి మరియు ప్రేమకు ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా గొప్ప ఆధ్యాత్మిక సందేశాన్ని అందించే పవిత్ర పండుగగా రంజాన్ నిలిచింది అని తెలియజేశారు సహనం, నియంత్రణ, క్రమశిక్షణ, దాతృత్వం వంటి ఉన్నతమైన మానవ విలువలను అలవర్చుకునే పవిత్ర కాలంగా రంజాన్ అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం రంజాన్ యొక్క ప్రధాన ఉద్దేశమని, అదే భావనతో రంజాన్ తోఫా కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని ఉన్నారు. ఈ కార్యక్రమంలో జక్కం శ్రీమన్నారాయణ ఏఎంసీ చైర్మన్ చాగంటి



మురళీకృష్ణ డిసిసిబి చైర్మన్కొప్పాడి రవీంద్రనాథ్ ఠాగూర్ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కన్వీనర్ గౌతమి కళాశాల కరస్పాండ్ సెక్రటరీ దుర్గాప్రసాద్ వాతాడి ఉమామహేశ్వర రావు నరసాపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంకు భాస్కర్ నాయుడు , మైనారిటీ విభాగం అధ్యక్షులు మౌలాలి ఖాన్,ఉపాధ్యక్షులు ఖాజా, అలీషా, కార్యదర్శులు షాబాజీ షరీఫ్,ఖమృద్దీన్, ఆయుబ్ ఖాన్, నాగిడి రాంబాబు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు ఎలమంచిలి విజయ్ ,ముస్లిం మత పెద్దలు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ జీఎంసీ బాలయోగి వర్ధంతి నివాళులర్పించిన ఇన్చార్జ్ రామరాజు

**నర్సాపురం మార్చి 3**
**నీలగిరి వార్త ప్రతినిధి**



లోక్ సభ తొలి దళిత స్పీకర్, టీడీపీ సీనియర్ నేత స్వర్గీయ జీఎంసీ బాలయోగి వర్ధంతి సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ రామరాజు ఘన నివాళులు అర్పించారు దళితులు, బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషిచేశారు. సామాన్య కుటుంబంలో జన్మించి లోక్ సభ స్పీకర్ గా ఎదిగారు. దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేశారు. దేశానికి, రాష్ట్రానికి వారు అందించిన సేవలు చిరస్మరణీయం. కోనసీమ ముద్దుబిడ్డ బాలయోగి ఆశయ సాధనకు ప్రతిఒక్కరం కృషిచేద్దాం. అని నర్సాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పోత్తూరి రామరాజు అన్నారు.



# జరిమానాలు వేసి డబ్బులు వసూలు చేస్తే సరిపోదు

## పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై షాహిద్ అఫ్రిది నిప్పులు

20 వరల్డ్ కప్ 2026లో పాకిస్థాన్ జట్టు ప్రస్థానం అత్యంత దారుణంగా ముగిసింది. కనీసం సెమీఫైనల్ చేరుతుందనుకున్న ఆ జట్టు సూపర్ 8 దశలోనే ఇంటిముఖం పట్టడంతో ఆ దేశంలో ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వైఫల్యానికి బాధ్యులను చేస్తూ పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆటగాళ్లపై కఠిన చర్యలకు దిగినట్లు సమాచారం. జట్టులోని ప్రతి ఆటగాడికి రూ.50 లక్షల జరిమానా విధించాలని పీసీబీ నిర్ణయించినట్లు వార్తలు వస్తున్నాయి. బోర్డు నుంచి ఇంకా అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ వార్త పాక్ క్రికెట్ వర్గాల్లో పెను దుమారాన్ని రేపుతోంది. ఈ కఠిన నిర్ణయానికి ప్రధాన కారణం భారత్ చేతిలో ఎదురైన ఘోర పరాజయమేనని తెలుస్తోంది. గ్రూప్ దశలో అమెరికా, నెదర్లాండ్స్, నమీబియా వంటి చిన్న జట్లపై గెలిచినప్పటికీ, టీమిండియా చేతిలో ఓడిపోవడం పాక్ బోర్డుకు మింగుడుపడలేదు. ఇక సూపర్ 8లో న్యూజిలాండ్‌తో మ్యాచ్ వర్షం వల్ల రద్దు కావడం, ఇంగ్లాండ్‌తో ఓటమి, శ్రీలంకపై నామమాత్రపు విజయం సాధించడంతో పాకిస్థాన్ సెమీస్ రేసు నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. సల్మాన్ అలీ ఆగా సారథ్యంలో బరిలోకి దిగిన పాక్ జట్టు ఏ దశలోనూ పటిష్టమైన జట్టుగా కనిపించకపోవడం అభిమానులను తీవ్రంగా నిరాశపరిచింది. పీసీబీ తీసుకున్న జరిమానా నిర్ణయంపై పాక్ మాజీ దిగ్గజం షాహిద్ అఫ్రిది నిప్పులు చెరిగారు. జరిమానాలు వేయడం వల్ల ఆట మెరుగుపడదని, ఇది చాలా సంకుచితమైన ఆలోచన అని ఆయన మండిపడ్డారు. కేవలం డబ్బులు వసూలు చేస్తే సరిపోదని, అసలు సమస్య క్రికెట్ వ్యవస్థలో ఉందని అఫ్రిది విమర్శించారు. వరుసగా విఫలమవుతున్న ఆటగాళ్లను జట్టు నుంచి తప్పించి, వారిని మళ్ళీ డొమెస్టిక్ క్రికెట్ ఆడి ఫామ్ నిరూపించుకోమని చెప్పాలని ఆయన సూచించారు. జట్టులో కొత్త రక్తాన్ని నింపాల్సిన సమయం వచ్చిందని, జరిమానాలు వేయడం వల్ల ఆటగాళ్లలో భయం పెరుగుతుందే తప్ప టాలెంట్ బయటకు రాదని అఫ్రిది ఘాటుగా స్పందించారు. సోషల్ మీడియాలో కూడా ఈ విషయంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కొందరు బోర్డు నిర్ణయాన్ని సమర్థిస్తుంటే, మరికొందరు మాత్రం అఫ్రిది మాటల్లో నిజముందని అభిప్రాయపడుతున్నారు. ఆటగాళ్ల జీతాల నుంచి కోత విధించడం కంటే, మేనేజ్మెంట్ లో మార్పులు చేయాలని ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. మొత్తానికి టీ20 వరల్డ్ కప్ ఓటమి పాకిస్థాన్ క్రికెట్‌ను కోలుకోలేని దెబ్బ తీసింది. మరి రాబోయే రోజుల్లో బోర్డు ఎలాంటి ప్రక్షాళన చేపడుతుందో చూడాలి.

# అత్యంత విజయవంతమైన కెప్టెన్‌గా సూర్యకుమార్ యాదవ్

భారత టీ20 క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇండియా స్టార్ బ్యాటర్ సూర్యకుమార్ యాదవ్ ఇప్పుడు భారత్ తరఫున అత్యంత విజయవంతమైన టీ20 ఇంటర్నేషనల్ కెప్టెన్‌గా అవతరించాడు. మ్యాచ్ గెలుపు శాతం ( విషయంలో సూర్య మాజీ కెప్టెన్ రోహిత్ శర్మను అధిగమించాడు. మార్చి 1, 2026 నాటి గణాంకాల ప్రకారం, సూర్యకుమార్ యాదవ్ 50 టీ20× మ్యాచ్‌లకు కెప్టెన్సీ వహించి 40 మ్యాచ్‌ల్లో విజయం సాధించాడు. సూర్య గెలుపు శాతం 81.25%. కనీసం 50 మ్యాచ్‌లకు కెప్టెన్సీ చేసిన ఏ భారత కెప్టెన్ కంటే కూడా ఇది అత్యుత్తమం. మరోవైపు మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 62 మ్యాచ్‌ల్లో 50 విజయాలు నమోదు చేయగా, గెలుపు శాతం 79.83 గా ఉంది. సూర్యకుమార్ యాదవ్ నాయకత్వంలో భారత్ తన మొదటి 46 మ్యాచ్‌ల్లో 37 విజయాలు నమోదు చేసింది. సూర్య ఆలోచనా విధానం, వ్యూహాలతో పాటు రోహిత్ సెట్ చేసిన టీమ్ జట్టుకు కొత్త గుర్తింపును ఇచ్చాయి. ప్రస్తుతం ఇండియాను 2026 టీ20 వరల్డ్ కప్ సెమీఫైనల్ వరకు తీసుకెళ్లాడు. గ్రూప్ స్టేజ్, సూపర్-8లో జట్టు ప్రదర్శన అభిమానులను ఆకట్టుకుంది. ఇతర కెప్టెన్ల విషయానికి వస్తే, విరాట్ కోహ్లీ 50 మ్యాచ్‌ల్లో సుమారు 64 శాతం విజయాలు సాధించారు. ఎంఎస్ ధోనీ సారథ్యంలో భారత్ 72 మ్యాచ్‌లు ఆడగా, అందులో గెలుపు శాతం 59.28 గా నమోదైంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో భారత జట్టు ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌత్ ఆఫ్రికా వంటి పటిష్ట జట్లపై సిరీస్ విజయాలను అందుకుంది. అంతేకాకుండా టీ20 ఫార్మాట్లో జరిగిన 2025 ఆసియా కప్ టైటిల్‌ను కూడా భారత్ సూర్య నేతృత్వంలోనే కైవసం చేసుకుంది. 50 మ్యాచ్‌ల్లో 40 విజయాలు నమోదు చేయడం ద్వారా అఫ్గానిస్తాన్ మాజీ కెప్టెన్ అస్గర్ అఫ్గాన్ రికార్డును కూడా సూర్యకుమార్ సమం చేశాడు. మొత్తం విజయాల సంఖ్య పరంగా రోహిత్ శర్మ ఇప్పటికీ ముందే ఉన్నారు. ఆయన టీ20×లలో భారత్‌కు 50 విజయాలను అందించాడు. 2024 టీ20 వరల్డ్ కప్ టైటిల్‌ను కూడా భారత్ కు అందించిన కెప్టెన్‌గా ధోనీ తరువాత రోహిత్ నిలిచాడు. ఆ తర్వాత ఆయన ఈ ఫార్మాట్ నుండి రిటైర్మెంట్ ప్రకటించాడు. విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా సైతం టీ20 వరల్డ్ కప్ విజయం తరువాత ఫార్మాట్ కు రిటైర్మెంట్ ప్రకటించారు. అయితే గెలుపు శాతం పరంగా చూస్తే భారత్ తరఫున సూర్యకుమార్ యాదవ్ అందరి కంటే ముందున్నాడు. మార్చి 5న ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లాంట్ జట్లు తలపడనున్నాయి. ఈ మ్యాచ్ లో నెగ్గిన జట్టు టీ20 వరల్డ్ కప్ ఫైనల్‌కు దూసుకెళ్తుంది. కోల్‌కతాలో మార్చి 4న జరిగే మరో సెమీఫైనల్లో నెగ్గిన జట్టు తొలి ఫైనలిస్ట్ అవుతుంది. ఇప్పటివరకూ న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా జట్లు టీ20 వరల్డ్ కప్ సాధించలేదు.






# బీస్ట్ మోడ్‌తో హీట్ పెంచిన ధోని..

పీఎల్ 2026కు ముందు చెన్నై సూపర్ కింగ్స్ శిబిరం ఉత్సాహంగా ప్రారంభమైంది. మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ, ప్రస్తుత కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ నెట్స్‌లో తుఫాన్ బ్యాటింగ్ చేస్తూ ప్రత్యర్థి బౌలర్లకు హెచ్చరికలు జారీ చేసినట్టున్నారు. ఆదివారం చెన్నైలో జరిగిన తొలి ప్రాక్టీస్ సెషన్‌తో ఐపీఎల్ 2026 సన్నాహాలు మొదలయ్యాయి. ఐదు సార్లు ఛాంపియన్ అయిన సీఎస్కే, ఫ్రాంచైజీ హై-పర్ఫార్మెన్స్ సెంటర్‌లో క్యాంప్ ప్రారంభించింది. ఈ శిక్షణ శిబిరంలో అయుష్ మ్హాత్రే, ముకేష్ చౌదరి, రాహుల్ చహర్, ఉర్విల్ పటేల్, రామకృష్ణ ఘోష్, సర్ఫరాజ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఫ్రాంచైజీ విడుదల చేసిన వీడియోల్లో ధోనీ, గైక్వాడ్ పక్కపక్కనే నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తూ కనిపించారు. ధోనీ తన ప్రత్యేక స్టైల్లో భారీ షాట్లు ఆడగా, గైక్వాడ్ సాఫీ ఫుట్‌వర్క్‌తో మంచి లయలో కనిపించాడు. కొత్తగా జట్టులో చేరిన ప్రశాంత్ వీర్, కార్తిక్ శర్మ కూడా డ్రిల్స్‌లో పాల్గొన్నారు. ట్రైనింగ్ వీడియోలో సర్ఫరాజ్ ఖాన్ ధోనీ బ్యాటింగ్‌ను దగ్గరగా గమనించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రస్తుతం క్యాంప్‌లో భారత దేశీయ ఆటగాళ్లే ఉన్నారు. జాతీయ జట్టులో ఉన్న ఆటగాళ్లు తర్వాత చేరనున్నారు. టీ20 వరల్డ్ కప్‌లో పాల్గొంటున్న సంజూ శాంసన్, శివమ్ దూబే టోర్నమెంట్ మార్చి 7న ముగిసిన తర్వాత జట్టులో చేరే అవకాశముంది. రంజీ ట్రోఫీ ఫైనల్ ముగించుకుని వస్తున్న శ్రేయాస్ గోపాల్ కూడా తరువాత క్యాంప్‌లో పాల్గొంటారు. మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా అంతర్జాతీయ ఆటగాళ్ల ప్రయాణ షెడ్యూల్‌పై స్పష్టత లేదు. ఐపీఎల్ 2026 పూర్తి ఫిక్చర్ జాబితాపై కూడా అధికారిక ప్రకటన కోసం వేచి చూడాల్సి ఉంది. అయితే టీ20 వరల్డ్ కప్‌లో పాల్గొంటున్న అంతర్జాతీయ ఆటగాళ్లు తమ జట్ల క్యాంపెయిన్ ముగిసిన వెంటనే సీఎస్కే క్యాంప్‌లో చేరనున్నారు. ఐపీఎల్ 2026 ప్రారంభానికి ముందే ధోనీ-గైక్వాడ్ ఫామ్‌లో కనిపించడం సీఎస్కే అభిమానులకు పెద్ద ఊరటనిచ్చే వార్తగా మారింది...........

# పాకిస్థాన్ జట్టు నిష్క్రమించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం






టీ20 ప్రపంచ కప్ 2026 నుంచి పాకిస్థాన్ జట్టు నిష్క్రమించిన తీరుపై ఆ దేశ మాజీ క్రికెటర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పాక్ మాజీ వికెట్ కీపర్, బ్యాటర్ రషీద్ లతీఫ్ చేసిన కామెంట్స్ ఇప్పుడు పాక్ క్రికెట్ వర్గాల్లో పెను దుమారం రేపుతున్నాయి. పాకిస్థాన్ జట్టు ఓటమికి ప్రధాన కారణం కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాకు క్రీడపై అవగాహన లేకపోవడమేనని రషీద్ లతీఫ్ మండిపడ్డారు. 'హర్నా మనా హై' అనే టీవీ షోలో మాట్లాడుతూ ఆయన ఓ సంచలన కామెంట్ చేశారు. "ఒకవేళ ఈ కెప్టెన్‌కు వసీం అక్రమ్, వకార్ యూనిస్, షోయబ్ అక్తర్ వంటి దిగ్గజ బౌలర్లను ఇచ్చినా సరే, అతను మ్యాచ్‌ను ఓడించేస్తాడు" అని ఎద్దేవా చేశారు. జట్టులో నాణ్యమైన బౌలర్లు ఉన్నప్పటికీ.. వారిని సరైన సమయంలో ఉపయోగించుకోలేకపోవడమే పాక్ కొంపముంచిందని ఆయన అభిప్రాయపడ్డారు.శ్రీలంకతో జరిగిన కీలక మ్యాచ్‌లో పాకిస్థాన్ 212 పరుగుల భారీ స్కోరు సాధించినప్పటికీ.. సెమీస్‌కు వెళ్లాలంటే లంకను 147 పరుగుల లోపే కట్టడి చేయాల్సిన సమీకరణం ఉంది. అయితే బౌలింగ్ మార్పుల్లో కెప్టెన్ చేసిన తప్పిదాల వల్ల లంక ఏకంగా 207 పరుగులు చేసింది. డెత్ ఓవర్ల కోసం కీలక బౌలర్ నసీమ్ షా ఓవర్లను దాచి ఉంచకపోవడం, వికెట్లు తీయగల అబ్రార్ అహ్మద్‌ను ఆలస్యంగా బౌలింగ్‌కు తీసుకురావడం వంటి నిర్ణయాలు జట్టును దెబ్బతీశాయని లతీఫ్ వేలెత్తి చూపారు. ముఖ్యంగా షాదాబ్ ఖాన్‌ను 15వ ఓవర్లో బౌలింగ్‌కు పిలవడం కెప్టెన్ అజ్ఞానానికి నిదర్శనమని ఆయన దుయ్యబట్టారు.జట్టు వైఫల్యానికి కేవలం కెప్టెన్ మాత్రమే కాకుండా.. హెడ్ కోచ్ మైక్ హెసన్, సపోర్ట్ స్టాఫ్ కూడా సమాన బాధ్యత వహించాలని రషీద్ లతీఫ్ డిమాండ్ చేశారు. బ్యాటింగ్ ఆర్డర్‌ను ఇష్టానుసారంగా మారుస్తూ ఆటగాళ్లలో స్థిరత్వం లేకుండా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. "నఫాయ్, షాదాబ్ వంటి వారిని ఏ స్థానంలో పంపాలో తెలియని అయోమయంలో మేనేజ్‌మెంట్ ఉంది. ఈ అనవసర ప్రయోగాల వల్లే పాకిస్థాన్ వరుస పరాజయాలను ఎదుర్కొంటోంది" అని లతీఫ్ విశ్లేషించారు.శ్రీలంకపై నెగ్గినప్పటికీ.. నెట్ రన్ రేట్ కారణంగా న్యూజిలాండ్‌ను అధిగమించలేక పాకిస్థాన్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ పరాజయం నేపథ్యంలో పాక్ క్రికెట్ బోర్డు నాయకత్వ బాధ్యతలు, కోచింగ్ సిబ్బందిపై కఠిన నిర్ణయాలు తీసుకోవాలని మాజీలు డిమాండ్ చేస్తున్నారు. జట్టును గాడిలో పెట్టాలంటే సమూల మార్పులు అవసరమని రషీద్ లతీఫ్ తన విశ్లేషణను ముగించారు.




# అభిషేక్ శర్మ టెక్నిక్‌లో లోపాలు ఉన్నాయి టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్

టీ20 ప్రపంచకప్ 2026 తుది దశకు చేరుకుంది. సెమీ ఫైనల్‌లో పటిష్టమైన ఇంగ్లండ్ జట్టుతో తలపడనున్న తరుణంలో టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ భారత జట్టును అప్రమత్తం చేశారు. టోర్నీ పొడుగునా భారత్ అద్భుతంగా ఆడినప్పటికీ.. సెమీస్ వంటి నాకౌట్ మ్యాచ్‌ల్లో చిన్న పొరపాట్లు కూడా భారీ మూల్యాన్ని చెల్లించాల్సి ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టెక్నిక్, కీలక ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్ సరళిపై ఇర్ఫాన్ పఠాన్ లోతైన విశ్లేషణ చేశారు.వెస్టిండీస్‌తో జరిగిన సూపర్-8 మ్యాచ్‌లో అభిషేక్ శర్మ కేవలం 10 పరుగులకే వెనుదిరగడం పట్ల ఇర్ఫాన్ పఠాన్ ఆందోళన వ్యక్తం చేశారు. అభిషేక్ శర్మ బ్యాటింగ్ స్టైల్లో ఓ కీలక లోపాన్ని గమనించినట్లు ఆయన వెల్లడించారు. షాట్ ఆడే సమయంలో అభిషేక్ శర్మ తన వెనుక మోకాలిని ఎక్కువగా వంచుతున్నాడని.. దీనివల్ల అతని శరీర సమతుల్యత దెబ్బతిని వెనక్కి పడిపోతున్నాడని ఇర్ఫాన్ పఠాన్ వివరించారు. నాణ్యమైన బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే బ్యాటర్ బరువు ముందు కాలిపై ఉండాలని.. అప్పుడే షాట్‌లో పవర్, కంట్రోల్ ఉంటుందని ఆయన సూచించారు. జింబాబ్వేపై హాఫ్ సెంచరీ చేసిన తర్వాత అభిషేక్ ఫామ్ కాస్త తగ్గడం సెమీస్‌కు ముందు ఆలోచించాల్సిన విషయమేనని పేర్కొన్నారు.ప్రస్తుతం టీమిండియా తరఫున ఈ టోర్నీలో 231 పరుగులతో టాప్ స్కోరర్‌గా ఉన్న సూర్యకుమార్ యాదవ్‌కు కూడా ఇర్ఫాన్ పఠాన్ ఓ కీలక సలహా ఇచ్చారు. సూర్య ఆరంభంలో అద్భుతమైన షాట్లు ఆడుతున్నప్పటికీ.. వాటిని భారీ స్కోర్లుగా మార్చడంలో ఈ మధ్య విఫలమవుతున్నాడని పఠాన్ గుర్తు చేశారు. అమెరికాపై 84 పరుగుల వీరోచిత ఇన్నింగ్స్ తర్వాత సూర్య మళ్లీ ఆ స్థాయిలో మెరవలేదు. ఇంగ్లండ్ వంటి మేటి జట్లతో ఆడేటప్పుడు సూర్య క్రీజులో ఎక్కువ సమయం గడపడం జట్టుకు ఎంతో అవసరమని.. అతను కేవలం మెరుపులు మెరిపించడమే కాకుండా ఇన్నింగ్స్‌ను ఆఖరి వరకు నడిపించాలని పఠాన్ కోరారు.వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో భారత్ విజయం సాధించిన తీరును పఠాన్ ప్రశంసించారు. వెస్టిండీస్ బ్యాటర్లు 195 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా.. భారత్ వెనక్కు తగ్గలేదు. ఆరంభంలో ఓపెనర్లు నిరాశపరిచినప్పటికీ, సంజూ శాంసన్ తన అసాధారణ పోరాటంతో (97 నాటౌట్) మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. అతనికి తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా అండగా నిలిచారు. ఈ విజయం జట్టులో ఆత్మవిశ్వాసాన్ని నింపినప్పటికీ.. సెమీస్‌లో ఇంగ్లండ్ బౌలింగ్‌ను ఎదుర్కోవాలంటే టాపార్డర్ నుంచి బలమైన పునాది అవసరమని ఇర్ఫాన్ పఠాన్ తేల్చి చెప్పాడు.



# అల్లూ వారింట పెళ్లి బాజాలు ఘనంగా శిరీష్ ప్రీవెడ్డింగ్ రిసెప్షన్


అల్లూ వారింట పెళ్లి బాజాలు మోగుతున్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సోదరుడు అల్లు శిరీష్ త్వరలో పెళ్లి పీటలెక్కబోతున్నారు. తన ప్రేయసి నయనికా రెడ్డితో ఈ నెల 6న శిరీష్ వివాహం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అల్లూ కుటుంబం హైదరాబాద్‌లోని అల్లూ స్టూడియోస్‌లో భారీ స్థాయిలో ప్రీ-వెడ్డింగ్ రిసెప్షన్‌ను నిర్వహించింది. ఈ వేడుకకు సినీ, రాజకీయ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇండస్టీ నుంచి నందమూరి బాలకృష్ణ, అక్కినేని నాగార్జున, రామ్ చరణ్, మోహన్ బాబు, నాని, నాగచైతన్య, గోపీచంద్, బ్రహ్మానందం, రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. దర్శకుల్లో కె. రాఘవేంద్రరావు, అట్లీ, వి.వి. వినాయక్ పాల్గొన్నారు. ప్రముఖ నిర్మాత అశ్వనీ దత్ కూడా ఈ వేడుకలో కనిపించారు. రాజకీయ వర్గాల నుంచి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి, ఏపీ ఉప సభాపతి రఘురాకృష్ణరాజు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. అయితే ఈ కార్యక్రమంలో మలయాళ నటుడు, దర్శకుడు బాసిల్ జోసెఫ్ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. టొవినో థామస్ హీరోగా తెరకెక్కించిన సూపర్ హీరో చిత్రం మిన్నల్ మురళితో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన బాసిల్ జోసెఫ్ ఈ వేడుకలో కనిపించడంతో ఇండస్టీ వర్గాల్లో చర్చలు మొదలయ్యాయి. ఇటీవల అల్లు అర్జున్ హీరోగా బాసిల్ జోసెఫ్ ఓ సూపర్ హీరో కథను తెరకెక్కించబోతున్నారన్న వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. 'శక్తిమాన్' పేరుతో భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ సిద్ధమవుతోందని ప్రచారం జరిగింది. అయితే ఆ వార్తల్లో నిజం లేదని బాసిల్ గతంలో స్పష్టం చేశారు. అయినప్పటికీ శిరీష్ ప్రీ-వెడ్డింగ్ వేడుకలో బన్నీ స్వయంగా బాసిల్‌ను అందరికీ పరిచయం చేయడం మళ్లీ ఆ ప్రాజెక్ట్‌పై ఊహాగానాలకు తెరలేపింది. ఇండస్టీ ఇన్‌సైడ్ టాక్ ప్రకారం, బన్నీ?బాసిల్ జోసెఫ్ కాంబినేషన్‌లో ప్రాజెక్ట్‌కు సంబంధించిన చర్చలు మళ్లీ ప్రారంభమైనట్లు తెలుస్తోంది. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందన్న వార్తలు వినిపిస్తు న్నాయి. ప్రస్తుతం అల్లు అర్జున్ రెండు భారీ ప్రాజెక్టలతో బిజీగా ఉన్నారు. ఒకటి అట్లీ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ హీరో పాన్ వరల్డ్ చిత్రం కాగా, మరొకటి లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్టైనర్. ముఖ్యంగా అట్లీతో చేస్తున్న పాన్ వరల్డ్ ప్రాజెక్ట్ షూటింగ్ శరవేగంగా సాగుతోంది.



# నేడు విరోష్ దంపతుల రిసెప్షన్ ఆహ్వానం ఉన్నవారికే ఎంట్రీ

టాలీవుడ్ స్టార్ కపుల్ విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న (వీరోష్) పెళ్లి వేడుకలు ఘనంగా ముగుస్తున్నాయి. ఉదయ్‌పూర్‌లో ఫిబ్రవరి 26న వీరి వివాహం అత్యంత ప్రైవేట్‌గా జరిగిన విషయం తెలిసిందే. మార్చి 2న సొంతూళ్లో ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం సాగింది. ఇక మార్చి 4 బుధవారం హైదరాబాద్‌లో వీరి గ్రాండ్ వెడ్డింగ్ రిసెప్షన్ జరగనుంది. ఈ వేడుకకు సంబంధించి 'టీమ్ విరోష్' తాజాగా కీలక ప్రకటన విడుదల చేసినట్లు తెలుస్తుంది. ఈ రిసెప్షన్‌కు ఆహ్వానించిన అతిథులకు మాత్రమే అనుమతి ఉండబోతున్నట్లు సమాచారం. ప్రతి అతిథికి ఒక ప్రత్యేకమైన ఒకసారి మాత్రమే ఉపయోగించగల క్యూఆర్ కోడ్‌ను పంపినట్లు సమాచారం. ఎంట్రీ వద్ద దీనిని స్కాన్ చేసిన తర్వాతే లోపలికి అనుమతించబోతున్నారు. అలాగే ఆహ్వాన పత్రిక మరియు క్యూఆర్ కోడ్ లేని అభిమానులు, ఇతరులు ఎవరూ వేదిక వద్దకు రావద్దని టీమ్ విరోష్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. మరోవైపు ఈ వేడుక జరిగే ప్రాంతం మొత్తం పోలీసుల పర్యవేక్షణలో ఉంటుందని, భద్రతా కారణాల దృష్ట్యా ఎవరినీ అనుమతించ బోమని స్పష్టం చేశారు. అభిమానుల తాకిడి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున, శాంతిభద్రతల దృష్ట్యా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.










## లావణ్య త్రిపాఠి..సతీలీలావతి విడుదల వాయిదా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సతీ లీలావతి' విడుదల వాయిదా పడింది. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మిస్తున్న ఈ సినిమా ఇప్పటికే షూటింగ్ చివరి దశకు చేరుకుంది. నరేష్, వీటీవీ గణెళిష్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ఎ÷-లాన్ చేశారు. మొదటగా మార్చి 6న విడుదల చేయాలని నిర్ణయించారు. అయితే విడుదలకు సమీపిస్తున్న వేళ అనూహ్య పరిణామాలు చోటుచేసు కోవడంతో రిలీజ్‌ను వాయిదా వేయాల్సి వచ్చిందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది.దుర్గాదేవి పిక్చర్స్ విడుదల చేసిన ప్రకటనలో, 'లావణ్య త్రిపాఠి, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో రూపొందిన 'సతీ లీలావతి' చిత్రాన్ని మార్చి 6న విడుదల చేయాలని భావించాం. అయితే కొన్ని సాంకేతిక కారణాల వల్ల నిర్ణయించిన తేదీన విడుదల సాధ్యంకాలేదు. కొత్త విడుదల తేదీని త్వరలో ప్రకటిస్తాం. ఎలాంటి రాజీ లేకుండా, ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా చిత్రాన్ని సిద్ధం చేస్తున్నాం' అని పేర్కొన్నారు. కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథను మలిచినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. గతంలో 'భీమిలి కబడ్డీ జట్టు', 'శివ మనసులో శ్రుతి', 'శంకర' వంటి చిత్రాలతో ఆకట్టుకున్న దర్శకుడు తాతినేని సత్య ఈసారి పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను అందించనున్నారని తెలుస్తోంది. ఇక లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత విడుదలవుతున్న తొలి చిత్రం కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఆమె కొత్త లుక్, పాత్రలోని వైవిధ్యం ప్రేక్షకులను ఆకట్టుకుంటాయని యూనిట్ నమ్మకంగా చెబుతోంది. ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై హైప్ పెరిగింది. వాయిదా వార్త అభిమానులను కొంత నిరాశకు గురి చేసినప్పటికీ, క్వాలిటీ కోసం తీసుకున్న నిర్ణయమని మేకర్స్ స్పష్టం చేయడంతో సినీ ప్రియులు కొత్త రిలీజ్ డేట్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## థియేటర్లలో ఈ వారం పలు కొత్త సినిమాలు

ఈ వారం థియేటర్లలో పలు సినిమాలు విడుదలవుతున్నాయి. శ్రీవిష్ణు కథానాయకుడిగా నటించిన క్రైమ్ థ్రిల్లర్ 'మృత్యుంజయ్'. శ్రీ హుసేన్ షా కిరణ్ దర్శకుడు. రెబా మోనికా జాన్ కీలక పాత్ర పోషించింది. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ మార్చి 6న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఉత్కంఠ రేకెత్తించే కథ, కథనాలతో ఈ మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రాలు చూస్తే అర్థమవుతోంది. పాటలు, వినోదం లేకుండా సాగే అచ్చమైన క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందించినట్లు చిత్ర బృందం తెలిపింది.ఇకపోతే 'ఈ చిత్రం నవ్విస్తుంది, భయపెడుతుంది. చివరివరకూ ఉత్కంఠభరితంగా సాగుతుంది' అంటున్నారు శివాజీ. ఆయన కీలక పాత్రలో ఈటీవీ విన్ ఒరిజినల్ మూవీగా రూపొందిన చిత్రం 'సాంప్రదాయిని సుప్పిని సుద్దపూసని'. లయ కథానాయిక. ఈ మూవీలో అలీ, ధనరాజ్, రోహన్, బబ్లూ, చిత్రం శ్రీను, కమల్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తొలుత ఈ మూవీని నేరుగా ఈటీవీ విన్ ఓటీటీ వేదికగా విడుదల చేయాలనుకున్నారు. కానీ, బలమైన కంటెంట్ కావడంతో థియేటర్‌కు తీసుకొస్తున్నారు. మార్చి 6న ఈ మూవీ విడుదల కానుంది.తెలుగు ప్రేక్షకులను అలరించడానికి మరో వినోదాత్మక కథ సిద్ధమైంది. శ్రీనాథ్ మాగంటి కథానాయకుడిగా బాల సతీశ్ దర్శకత్వంలో రూపొందుతున్న కామెడీ విలేజ్ డ్రామా 'మెన్షన్ హౌస్ మల్లేష్'. గ్రాయత్రి రమణ కథానాయిక. కనకమేడల ప్రొడక్షన్స్ పతాకంపై రాజేష్ నిర్మించారు. మార్చి 6న ఈమూవీ ప్రేక్షకుల ముందుకు రానుంది. కొత్తగా పెళ్లయిన మల్లేష్ అనే యువకుడికి శోభనం రోజు రాత్రి అతడి భార్య ఇచ్చిన షాక్ ఏంటి? దాని నుంచి అతడు ఎలా బయటపడ్డాడు?మల్లేష్‌కు ఊళ్లో ఉన్న పంచాయతీలు ఏంటి?




## 5న వృషకర్మ గ్లింప్స్ విడుదల

అక్కినేని నాగచైతన్య హీరోగా, మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా రూపుదిద్దుకుంటున్న భారీ బడ్జెట్ అడ్వెంచర్ థ్రిల్లర్ 'వృషకర్మ'. 'విరూపాక్ష' వంటి సెన్సేషనల్ హిట్ తర్వాత దర్శకుడు కార్తీక్ వర్మ దండు తెరకెక్కిస్తున్న సినిమా కావడంతో దీనిపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన పవర్‌ఫుల్ గ్లింప్స్‌ను విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమైంది. ఈ గ్లింప్స్ లాంచ్ ఈవెంట్‌ను అత్యంత గ్రాండ్‌గా నిర్వహించేందుకు మేకర్స్ ఒక ఆసక్తికరమైన వేదికను ఎంచుకున్నారు. ఈ నెల 5న విడుదల కానున్న 'వృషకర్మ' గ్లింప్స్‌ను హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పి సి ఎక్స్ స్క్రీన్‌పై ప్రదర్శించనున్నారు.గురువారం ఉదయం 10 గంటలకు ఈ కార్యక్రమం జరగనుంది. కేవలం మీడియా ప్రతినిధులు మాత్రమే కాకుండా, పెద్ద సంఖ్యలో అక్కినేని అభిమానులు కూడా ఈ ఈవెంట్‌కు హాజరుకానున్నారు. భారీ స్కేల్‌తో, హై టెక్నికల్ వాల్యూస్‌తో నిర్మిస్తున్న ఈ సినిమాకు 'కాంతార' ఫేమ్ అజనీష్ లోకనాథ్ సంగీతం అందిస్తున్నారు. సీనియర్ నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈ గ్లింప్స్ చైతు కెరీర్‌లోనే ఒక కొత్త మైలురాయిగా నిలుస్తుందని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.